# శ్రీ భద్రకాళి అమ్మవారికి లక్ష లిల్లీ పూలతో పుష్పార్చన




సూర్య దినపత్రిక
www.suryaa.com



ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
సోమవారం | 7 | ఏప్రిల్ | 2025 | పేజీలు : 23


కన్నుల పండువగా

శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం

రామ నామ స్మరణతో మార్మోగిన ఆలయాలు

భారీగా తరలి వచ్చిన భక్తులు

భక్తులకు తీర్థ ప్రసాదాలు, ముత్యాల తలంబ్రాలు అందచేత







# నేత్ర పర్వం... రాములోరి కల్యాణం



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 06, మేజర్ న్యూస్: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆదివారం శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీరామ నవమి వేడుకలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు.. అశేష భక్తజనం హాజరై శ్రీ రాముడి కల్యాణ ఘట్టాన్ని కనులారా తిలకించారు. రామ రామ నామ స్మరణతో ఆలయాల ప్రాంగణాలు మార్మోగాయి. ఉదయం నుంచే స్వామి వారి కల్యాణా నికి సంబంధించిన ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు మిగతా 2లో..

# సుడిగాలి దుమారం

కూలిన భోజన టెంట్లు

భక్తులకు గాయాలు... పట్టించుకోని అధికారులు



2 లో


శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం
గ్రా॥ కొనాయమాకుల, మం॥ గీసుగొండ, జి॥ వరంగల్.



మాలధారణ మహోత్సవాలు ప్రారంభం
41 మండల దీక్షలు
తేది : 30-03-2025 నుండి 12-04-2025
21 రోజుల అర్ధ మండల దీక్షలు
తేది : 28-04-2025 నుండి 2-05-2025 వరకు
11 రోజుల ఏకాదశదిన దీక్షలు
తేది : 8-05-2025 నుండి 12-05-2025 వరకు
ఆనంద్ సా సామిల్ & టింబర్ మర్చంట్స్
ఇండియన్ టేకు, ఇంపోర్టెడ్ టేకు, వేప అన్ని రకల సైజులు లభించును
హోల్ సేల్ & రిటేల్, సెల్ : 9652374864, 9866147343, 9866564221
ఇట్లు :
దేవాలయ ధర్మకర్తలు, అర్చకులు
సెల్ : 9849009125
9908863132

# మసీదు నూతన కమిటి ఎన్నిక

## నూతనసదర్ గాఎండి రెహమాన్ ఏకగ్రీవం

నెల్లికుదురు ఏప్రిల్ 6 మేజర్ న్యూస్(సూర్య) : మండల కేంద్రంలోని మసీదు నూతన సదర్ గ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుఎండి రెహమాన్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని మసీదు లో ముస్లింలం దరూ ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు.అనంతరం నూతన సదర్‌గా ఎన్నికైన రెహమాన్ మాట్లాడుతూ





ముస్లిం సోదరులఅభివృద్ధికి కృషిచే స్తానని అన్నారు.గౌరవ అధ్యక్షులుగా ఎస్ కే జహుర్ పాషా, కోశాధికారిగా సిహెచ్చి ఎస్కే సుభాహని,నాయబ్ సదర్ ఎండి హనిఫ్, ప్రచార కార్యదర్శిగా ఎండి అఫ్రోజ్ పాషా, సెక్రటరీగా ఎండిసాహెబ్ పాషా, సహాయకార్యదర్శిగా ఎండి అహ్మద్,గౌరవ సలహాదా రులుగా సొందు ఖాన్ ,సిరాజ్,అప్సర్ పాషా, బషీర్, అబ్దుల్లా, యాకూబ్ పాషా లను ఎన్ను కునట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు ఉన్నారు.

# పేదల కడుపు నింపేందుకే సన్నబియ్యం

## పిఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య
## మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు



మల్హర్, ఏప్రిల్ 06 మేజర్ న్యూస్ సూర్య : ఉచిత సన్న బియ్యం పథకం పేద ప్రజల కడుపు నిండా అన్నం తినడానికే కాంగ్రెస్ ప్రభుత్వం, మానిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మానవీయ కోణంలో ఆలోచించి తిసుకొచ్చిన చారిత్రాత్మకమైన పథకం అని పిఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దతూండ్ల గ్రామ పంచాయతీలో ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా సీఎం రేవంత్ రెడ్డి ,ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా ఈ ఉచిత సన్న బియ్యం పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఈ సన్నబియ్యం పథకం పేద ప్రజలకు వరంగా మారునుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల వెంకటస్వామి యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంత్రి రాజసమ్మయ్య, నాయకులు అడువాల శ్రీనివాస్, అడువాల మహేష్, అజ్మీర రాజు నాయక్, మాజీ వార్డ్ సభ్యులు బండ విష్ణువర్ధన్ రెడ్డి, కిషన్ నాయక్, పోలం శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేత్ర పర్వం... రాములోరి కల్యాణం

మొదటి పేజీ తరువాయి..

వేద బ్రాహ్మణులు నిర్ణయించిన సమయం ప్రకారం శ్రీ సీతారాముల కల్యాణాన్ని మంత్రోచ్చరణలతో నిర్వహించారు. వందలాది మంది భక్తులు





వేడుకలను కనులారా వీక్షించి తన్మ యం చెందారు. భక్తుల కోసం ఆయా ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

# సుడిగాలి దుమారం

## కూలిన భోజన టెంట్లు

## భక్తులకు గాయాలు ... పట్టించుకోని అధికారులు

పాలకుర్తి ఏప్రిల్ 06 మేజర్ న్యూస్ (సూర్య): వల్మీడీ శ్రీ సీతా రామచంద్రస్వామి కళ్యాణం అనంతరం భోజనశాల ప్రాంగణంలో సుడి గాలి దుమారం తో బీభత్సం చోటు చేసుకుంది. సుడిగాలి దుమారంతో భక్తులకు ఏర్పాటు చేసిన ఉచిత భోజన టెంట్లు కూలి భక్తులకు గాయాలయ్యాయి. పెద్ద వంగర మండలం గంట్లకుంట గ్రామానికి చెందిన సంధ్యారాణి, చెన్నూరు గ్రామానికి చెందిన మనుశ్రీ తదితరులకు టెంటు రాడ్లు తలలపై పడితీవ్ర రక్తస్రావం అయింది. పలువురి భక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. వాల్మిడి గ్రామానికి చెందిన వసురి మారమ్మ అనే మహిళకు తీవ్ర గాయాలతో అస్వస్థత గా ఉండడంతో పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడ అందుబాటులో అంబులెన్స్ లేక ప్రవేట్ వాహనంలో వారిని ఆసుపత్రికి తరలించారు.ఒక్కసారిగా భక్తులపై టెంట్లు కూలడంతో ప్రాణ భయంతో భక్తులు పరుగులు పెట్టారు. అక్కడ ఏర్పాటు చేసిన



భోజనాలు నేలపాలు అయినాయి.అయిన అక్కడ అధికారులు పట్టించు కొలేదని భక్తులు వాపోయారు.

# రణదివే స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలు చేపడతాం



## సిఐటియు మండల నాయకులు కాట సుధాకర్

జఫర్ గడ్, ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ సూర్య: కార్మికోద్యమ నేత సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బి టి రణదీవే స్ఫూర్తితో ఉద్యమాలు చేపడ తామని సిఐటియు మండల నాయకులు కాట సుధాకర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రణదీవే 35వ వర్ధంతి సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలోకామ్రేడ్ బీటీ రణదీవే చిత్రపటానికి పూలమాలలు వేసి సిఐటియు నాయకులు ఘనంగా నివాళులర్పించారు.అనంతరం సిఐటియు మండల నాయకులు కాట సుధాకర్ మాట్లాడుతూ నాటి బ్రిటిష్ సామ్రాజవాదానికి వ్యతిరేకంగా పోరాడుతూనే చారిత్రాత్మక కార్మిక ఉద్యమాలు నిర్వహించి కార్మికుల హక్కులను చట్టాలను సాధించిన మహనీయుడు బిటి రణదీవే అని అన్నారు స్వాతంత్ర అనంతరం ఈ దేశంలో కార్మికుల హక్కుల కోసం పోరాడే ట్రేడ్ యూనియన్ ఉండాలని సిఐటియు వ్యవస్థాపకుల్లో కీలక పాత్ర పోషించి తను మరణించేంతవరకు కార్మికుల కోసం అనేక కార్మిక ఉద్యమాలు నిర్మించి వారికి అండగా నిలిచిన కార్మిక బంధువు కామ్రేడ్ రణదీవే స్ఫూర్తితో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహించేందుకు కార్మికులను సంఘటితం చేయాలని కోరారు కార్యక్రమంలో నల్ల తీగల శ్రీను సాకి నర్సింగం కుల్ల రామచంద్రు మామిళ్ళ మల్లయ్య నీలం సురేష్ తాటికాయల యాదగిరి కుల్ల సురేందర్ ఎం యాకయ్య ఎస్ సారయ్య తోట నరసింగం ఎం కుమార్ ఎస్ లక్ష్మి యాతం సోమయ్య బాల బోయిన కుమార్ జి సమ్మయ్య పి కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



గీసుగొండ ఏప్రిల్ 06 మేజర్ న్యూస్ (సూర్య): భారతీయ జనత పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 16వ డివిజన్ ధర్మారంలో డివిజన్ అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న రాంప్రసాద్ బీజేపీ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి బిజెపి కార్యకర్తలు సైనికుల పంచాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ గట్టికొప్పుల రాంబాబు,జిల్లా కౌన్సిల్ మెంబెర్ గోదాసి అశ్విని కుమార్,బీజేపీ సీనియర్ నాయకులు ఆరే కుమార స్వామి,సుంకరి రాజు,డివిజన్ ప్రధాన కార్యదర్శి శంకతల శ్రీనివాస్,శక్తి కేంద్ర ఇంచార్జి బైకని వెంకటేష్,డివిజన్ సీనియర్ నాయకులు బొమ్మగాని దిలీప్ కుమార్,భూత్ అధ్యక్షులు పొలబోయిన నవీన్ కుమార్,లింగమూర్తి,పర్శ నాగరాజు,తోగారు రాజ్ కుమార్,బీజేపీ నాయకులు గట్టికొప్పుల వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు




మహాదేవపూర్ ఏప్రిల్ 6 ( మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ మందరగిరి వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శ్రీరాముని కళ్యాణానికి వచ్చే భక్తుల కోసం ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి శ్రీ మందరగిరి వెంకటేశ్వర స్వామి ఆలయ ఈవో బిల్లా శ్రీనివాస్ ముఖ్య అతిథిగా వచ్చి రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది అలాగే దేవస్థానం అర్చకులు తిరునగిరి నవీన్ కుమార్, ఆలయ సిబ్బంది, చింతల వెంకటేశ్వర్లు, అవినాష్, చింతకింది రాజు, చేకూర్తి సందీప్, తదితర సభ్యులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం



ఐనవోలు సూర్య న్యూస్ ఏప్రిల్ 6: ఆదివారం రోజున ఐనవోలు గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నందు అంగరంగ వైభోగంగా నిర్వహిస్తున్న శ్రీ సీతారాములు కళ్యాణ మహోత్సవం, సందర్భంగా మార్నని రవీందర్ రావు మధుమతి దంపతుల ఇంటి నుండి సంప్రదాయంగా,విగ్రహాలను తీసుకువచ్చిన మునిగాలా సమ్మయ్య సరిత దంపతులకు, పుల్యాల రాజిరెడ్డి, అడ్డగూడి సతీష్,దేవస్థానం నుండి ఈవో నాగేశ్వర్ రావు పట్టువస్త్రాలు తీసుకువచ్చారు,అర్చకులు ప్రత్యేక పూజల నిర్వహించడం జరిగింది, శ్రీ మార్నని రవీందర్ రావు మధుమతి దంపతులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది,శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తిలకించిన అనంతరం ప్రధాన అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు ప్రజలకు అందించారు, కష్టసుఖాలను సమదృష్టితో చూడగలిగే స్థిత ప్రజ్ఞత, కర్తవ్య పాలన, ధర్మనిరతి మూర్తీభవించిన శ్రీరాముని చల్లని దీవెనలు గ్రామ ప్రజల మీద ఉండాలని కోరుకుంటూ అందరికీ శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన దేవస్థానం కార్యనిర్వాహన అధికారి అద్దెంకి నాగేశ్వర్ రావు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

కాళేశ్వరం ఏప్రిల్ 6 ( మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం లో శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి అనుబంధ ఆలయం రామాలయంలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవ వేడుకల సందర్భంగా రామాలయంలోని కళ్యాణమంటపంలో ఆదివారం ఉదయం 10:30 గంటలకు పుష్యమి నక్షత్రం మిథున లగ్నంలో రామాలయం పూజారి ఆరుట్ల రామాచారి ఆధ్వర్యంలో ఆలయ అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవం తిలకించేందుకు గ్రామస్తులు, హనుమాన్ దీక్ష స్వాములు, వివిధ గ్రామాల నుంచి,భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణమంతా రామనామ స్మరణంతో మార్మోగింది. సీతారాముల కళ్యాణ వేడుకను కనులారా వీక్షించి భక్తులు తన్మయత్వం పొందారు. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా



కాళేశ్వరం ఎస్సై జి తమాషా రెడ్డి తమ సిబ్బందితో పర్యవేక్షించారు.





# వికసిత్ భారత్ గా మన దేశాన్ని తీర్చిదిద్దాలి

### టేకుమట్లలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### బిజెపి మండల అధ్యక్షులు దేశెట్టి గోపాల్

టేకుమట్ల ఏప్రిల్ 06 మేజర్ న్యూస్ సూర్య : రాబోయే రోజుల్లో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో మన దేశాన్ని వికసిత భారత్ గా విరిసిల్లేలా ప్రతి భారతీయ జనతా పార్టీ కార్యకర్త పనిచేయాలని బిజెపి మండల అధ్యక్షులు దేశెట్టి గోపాల్ పిలుపునిచ్చారు. ఆదివారం టేకుమట్ల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఎగరవేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1951 లో భారతీయ జన సంగ్ గా మొదలైన ఉద్యమం అంచలంచెలుగా ఎదిగి 1980లో భారతీయ జనతా పార్టీగా ఏర్పడిందని మొదట్లో అతి తక్కువ సీట్లతో రాజకీయ రంగ ప్రవేశం చేసిన భారతీయ జనతా పార్టీ నేడు భారతదేశంలోని 29 రాష్ట్రాల్లో కనీసం 20 రాష్ట్రాల్లోనైనా ఉనికిని చాటుకుంటూ మూడవసారి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ పరిపాలనను ప్రపంచ దేశాలు కొనియాడే విధంగా పాలిస్తుందని ఆయన అన్నారు.






భారతీయ జనతా పార్టీ అంటే క్రమశిక్షణ గల పార్టీ అని, క్రమశిక్షణ, త్యాగం, దేశభక్తి అనే మూల స్తంభాల మీద నిలబడుతుంది అన్నారు. భారతీయ జనతా పార్టీ ఈరోజు ఈ స్థాయిలో ఉందంటే శ్యాంప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్ పై,ఎల్కే అద్వానీ లాంటి మహనీయుల మార్గదర్శకంలో భారతీయ జనతా పార్టీ నడుస్తుందని బిజెపి మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్ అన్నారు. భారతీయ జనతా పార్టీ అంటే నియమ నిబద్ధత గల పార్టీ అని, అభివృద్ధిని ఆకాంక్షించే పార్టీ అని మాజీ ఎంపీ చందుపట్ల జంగారెడ్డి అనేవారిని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు గౌడ్ బిజెపి సీనియర్ నాయకులు కూర సురేందర్ రెడ్డి, మేకల వీరారెడ్డి, నల్ల సరోత్తమ్ రెడ్డి, బట్టల మొగిలి, దేశిని రాజమల్లు, సంద ప్రభాకర్, మండల నాయకురాలు నల్ల సునీత రెడ్డి, మండల నాయకులు దూస రాజయ్య, మల్లేష్, సతీష్, మురళి, కేంద్రం ఇంచార్జి గుండెబోయిన తిరుపతి గౌడ్, అశోక్, అజయ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

జఫర్ గడ్, ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు అన్ని రామాలయాలలో దైవదర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని రామాలయంలో దేవాలయ మంచాల ఎల్లయ్య దంపతులు ఆ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అదేవిధంగా కోణాచలం రాజా మాది సర్పంచ్ సొంటి రెడ్డి సంపత్ రెడ్డి దంపతులు స్వామివారికి పట్టు వస్తాడు సమర్పించి కల్యాణంలో పాల్గొన్నారు.





## బుద్ధారం దేవాలయంలో ఘనంగా సీతారాముల కళ్యాణం

### కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర దంపతులు

గణపురం,రూరల్ ఏప్రిల్ 06 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని బుద్ధారం గ్రామంలో కొలువైన శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయం లో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు పాల్గొని కళ్యాణ క్రతువులు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవ వేడుకలను వేద పండితులు శేషం శేషాచార్యులు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి పెద్ద సంఖ్యలో గ్రామస్థులు తరలివచ్చారు.



# ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

### సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

కాటారం, ఏప్రిల్ 06, మేజర్ సూర్య న్యూస్: ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.కాటారం మండలం ధన్వాడ గ్రామంలోని దత్తాత్రేయ స్వామి ఆలయంలో ఆదివారం అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణ





మహోత్సవం ఘనంగా జరిగింది. ధన్వాడ గ్రామ ప్రజల ఆధ్వర్యంలో వైభవపేతంగా జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథి గా తెలంగాణ ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలను సమర్పించి కళ్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో, వర్షాలు సకాలంలో కురిసి రాష్ట్రంలోని రైతులకు అధిక దిగుబడి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

### గణపురం మండల కేంద్రంలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

గణపురం రూరల్ ఏప్రిల్ 06 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ను బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు ఆవిష్కరించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి హాజరయ్యారు. మండల కేంద్రంతో పాటు ధర్మారావుపేట, బస్వరాజు పల్లి గొల్లపల్లి పాపయ్యపల్లి, ఎస్సీ కాలనీ చెల్పూరు బస్టాండ్ లో పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు సోమా దామోదర్ రాష్ట్ర నాయకులు దుప్పటి భద్రయ్య కన్వీనర్ ప్రవీణ్ కో కన్వీనర్ లు రాజశేఖర్, రాజిరెడ్డి నాయకులు మంద మహేష్, నరేందర్, దేవేందర్, వంశీ, రాజు, భార్గవ్, తిరుపతి, రమేష్, రాజేందర్, రాజానర్సు, శివ, రమేష్, రామారావు, సాయి, రాజశేఖర్,భారతమ్మ



తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగవైభవంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం

### పలుచోట్ల మహా అన్నదాన కార్యక్రమాలు
### ఊరూరా మారుమోగిన శ్రీరామ నామస్మరణ
### అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీరామ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన మహిళలు

టేకుమట్ల ఏప్రిల్ 06 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని శివరా మాంజనేయ ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గర్మిళ్లపల్లి రామాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో అభయాం జనేయ, భక్తాంజనేయ, శివాలయాలలో శ్రీరామనవమి పర్వదివాన్ని పురస్క రించుకొని శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో వేద పండితులు



శాస్త్రోత్తకంగా వేదమంత్రోచరణలతో, శ్రీ సీతారాములకు పట్టు వస్త్రాలు పుస్తె మెట్టెలు, జిలకర బెల్లం అద్ది,ముత్యాల తలంబ్రాలతో, మాంగల్య ధారణ



మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో రామనామ రామనామ స్మరణతో దేవాలయాలన్నీ మారు మ్రోగాయి, వైభవపీతంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో మ్రొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ సందర్భంగా భక్తులు కట్నకానుకలు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పలుచోట్ల మహా అన్నదాన కార్యక్రమం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని శివ రామాంజనేయ ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దాసరి రాజయ్య, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గరిమెళ్ళపల్లి గ్రామ రామాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సలిగంటి సంపత్ కుమార్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# నేత్రపర్వంగా పట్టాభి సీతారాముల కళ్యాణం

**శాస్త్రోక్తంగా కళ్యాణ క్రతువులు నిర్వహించిన వేద పండితులు**

**మంగళ హారతులతో తరలివచ్చిన మహిళలు**

**కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర**

గణపురం, రూరల్ ఏప్రిల్ 06 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం నేత్రపర్వంగా శ్రీ పట్టాభి సీతారామ కళ్యాణం





నిర్వహించారు. వేద పండితులు గోవర్ధన దుర్వాస ఆచార్యులు, శ్రీనివాసచార్యులు, గీతా భవన్ అరుణ్ లు శాస్త్రోక్తంగా కళ్యాణ క్రతువులు నిర్వహించగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవంలో ఆలయ కమిటీ చైర్మన్ తాళ్ల పెల్లి గోవర్ధన్ గౌడ్ లలిత దంపతులు, ధర్మకర్తలు, జంగిలి శ్రీనివాసరావు దంపతులు కూర్చున్నారు. పట్టాభి సీతారామ కళ్యాణానికి పెద్ద సంఖ్యలో మహిళలు మంగళహారతులతో తరలివచ్చి స్వామివారికి కళ్యాణ తలంబ్రాలు సమర్పించారు. ఆలయకమిటీ, శ్రీరామ భజన మండలి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు.



# మండలంలో బీజేపీ పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవాలు



నర్సింహులపేట ఏప్రిల్ 6 సూర్యా మేజర్ న్యూస్. ఘనంగా బిజెపి పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవాలు. ఆదివారం మండల కేంద్రంలో మండల ప్రధాన కార్యదర్శి సురబోయిన సతీష్, బొజ్జన్నపేటలో మండల ప్రధాన కార్యదర్శి మెరుగు యాకన్న ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాని ఉధేసించి మాట్లాడుతూ దేశమే ముందు దేహమైన కుటుంబమైనా ఆ తర్వాతే అనే సిద్ధాంతంతో అంత్యోదయ లక్ష్యంతో వికసిత్ భారత్ ధ్యేయంగా జాతీయ వాద భావనలతో జాతీయ సమైకృత పట్ల నిబద్ధతతో ప్రగతిశీల దృక్పథంతో ప్రజాస్వామ్య పద్ధతులతో లౌకిక వాదాన్ని అలంబనగా చేసుకొని రాజ్యాంగ స్ఫూర్తిని అండగా మలుచుకుని విలువలతో కూడిన రాజకీయాలతో సుపరిపాలన అందిస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిన భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, మరియు మండల ప్రజల అందరికీ హార్దిక శుభాకాంక్షలు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మైదం సురేష్ సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి,బీజేవైఎం మండల ప్రెసిడెంట్ సూరబోయిన సందీపు, బూత్ అధ్యక్షులు అంజి కుమార్, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు మెరుగు నాగేష్, రాము, వశిష్ట, వెంకన్న, సుజిత్, వెంకటేష్, మహేందర్, కాలునాయక్,బానోత్ రమేష్, జంపయ్య తదితరులు పాల్గొన్నారు.



## శ్రవణ్ శాస్త్రికి గుండ్రపల్లిలో పౌర సత్కారం



నెక్కొండ, ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ (సూర్య): నెక్కొండకు చెందిన ప్రముఖ వేద జ్యోతిష వాస్తు పండితులు బూరుగుపల్లి శ్రవణ శాస్త్రికి మండలంలోని గుండ్రపల్లి గ్రామంలో ఆదివారం పౌర సన్మానం స్థానిక శ్రీ సీతారామచం ద్రస్వామి దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు సంయుక్తంగా సన్మానించారు. విశ్వావసు నామ సంవత్సర ఉగాది పురస్కార గ్రహీత, ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డ్, జ్యోతిష వాస్తు బ్రహ్మ బూరుగుపల్లి శ్రావన్ శాస్త్రిని సన్మానించడం తమ బాధ్యతగా భావిస్తున్నా మన్నారు. ఈ ప్రాంతంలో వేద జ్యోతిష వాస్తు రంగాలలో ఆయన అంది స్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గోపాల కృష్ణమూర్తి, వేద పండితులు నిఖిల్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ కనపర్తి రమేష్, కోశాధికారి తాటిపర్తి అంజన్ రెడ్డి, వల్లెం కిషన్ రెడ్డి, బొల్ల శివకు మార్, బోల్ల చంద్రమౌళి, దొంగల వేణు, తాటిపర్తి నాగేంద్రమ్మ, కాసు మల్లికర్జున్ రెడ్డి, మనుబోతుల రమణ రెడ్డి, దామచర్ల సాంబశివరావు, బోల్ల ఆనందయ్య, సార సాంబాశివుడు, కాడబోయిన రాజ్ కుమార్, బొల్ల రవి, గుంటూరి రాజశేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి, బొంపల్లి శ్రీనివాస్, ఊపునూతుల నర్సయ్య, బొల్ల వీరస్వామి, పోతుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మజ్జిగ-బెల్లం పానకం వితరణ



జఫర్ గడ్, ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ సూర్య:మండల కేంద్రంలోని జఫర్ గడ్ రామాలయం వద్ద జరిగిన శ్రీ రామ నవమి కళ్యాణ వేడుకలలో పాల్గొన్న భక్తులకుఆర్యవైశ్యులు మజ్జిగ-బెల్లం పానకం వితరణ గావించారు..మండే ఎండలలో రాములవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో తమ వంతుగా చల్లని మజ్జిగ-బెల్లం పానకంను పంపిణీ చేసినట్లు అంచూరి యుగందర్ ,దాంశెట్టిసోమన్న,ఇమ్మడి అశోక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గందె సోమన్న, శ్రవణ్ కుమార్ , సంతోష్ ,సుధీర్,రాజ్ కుమార్ , అనీల్ కుమార్ అంచూరి ,శ్రీనివాస్ ,రామయ్య, రమేష్ ,సతీష్ , బజ్జూరి రమేష్ ,సురేష్ పాల్గొన్నారు.

## శ్రీరామనవమి సందర్భంగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన ముస్లిం మత పెద్దలు



గణపురం, రూరల్ ఏప్రిల్ 06 మేజర్ న్యూస్ సూర్య: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని చెల్పూర్ గ్రామంలో నిర్వహించిన సీతారామ కళ్యాణ మహోత్సవంలో ముస్లిం మత పెద్దలు మజ్జిగ ప్యాకెట్లను భక్తులకు పంపిణీ చేశారు. రామాలయం లో శ్రీ సీతరాముల కల్యాణ నికి వచ్చిన భక్తులకు చెల్పూరు ముస్లిం సోదరులు 550 మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గ్రామ ప్రముఖులు ముస్లిం సోదరులు పాల్గొనగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన ముస్లిం పెద్దలకు ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.



## కన్నుల పండువగా శ్రీ సీతారాముల కల్యాణం

**వాడవాడలా మారుమోగిన రామనామ స్మరణ**

**పంచముఖ ఆలయంలో వైభవంగా సీతా రాముల కల్యాణం**

**పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించిన భక్తులు**



గీసుగొండ ఏప్రిల్ 06 మేజర్ న్యూస్ (సూర్య): శ్రీరామ నవమిని పురస్కరిం చుకుని సీతారాముల కళ్యాణాలను ఆదివారం పలు గ్రామాల్లో వైభవంగా నిర్వహించారు.వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.ఆలయ అర్చకులు జాగర్లపూడి అయ్యప్ప శర్మ ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ చైర్మన్ సీతా ఆనంద్ సా బ్రదర్స్ అన్ని ఏర్పాట్లు చేశారు.అనంతరం అన్నదానం నిర్వహించారు.గీసుగొండ మండల కేంద్రంలోని శివాలయంలో శ్రీ సీతారాముల కల్యాణం అర్చకులు బెజ్జంకి బిక్షపతి,యాదగిరి లక్ష్మణ్ స్వామి ఆద్వర్యంలో కన్నుల పండువగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు.అన్నదాన సత్రంలో వడపప్పు,పానకం పంపిణీ చేశారు.

## శ్రీరామనవమి వేడుకలకు అల్లం బాల కిషోర్ రెడ్డి రూ.15 వేలు సహాయం



గీసుకొండ ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ (సూర్య): మచ్చాపూర్ గ్రామంలోని శ్రీ భవానీ శంకర సమేత భక్తాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న శ్రీ సీతా రాములు కళ్యాణ మహోత్సవానికి ప్రముఖ పారిశ్రామిక వేత్త,అల్లం స్వప్న బాల కిశోర్ రెడ్డి దంపతులు పంపిన రూ.5 వేలను ఆలయ నిర్వహాకులకు అల్లం మర్రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరగోని రాజ్ కుమార్ అందచేశారు.అలాగే విశ్వనాధపురం గ్రామంలోని శివాలయంలో శ్రీరామ నవమి వేడుకలకు అల్లం బాల కిషోర్ రెడ్డి రూ.10 వేలు నిర్వాహకులకు పంపించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితులు దూపం రాజు,కాంగ్రెస్ నాయకులు కందికొండ రాజ్ కుమార్,యాగోని రజనీ కాంత్ ,దౌడు రాజేష్,ఇనుముల ప్రభాకర్,మంద రమేష్,బత్తిని భాస్కర్,బిల్ల అనిల్,నమిండ్ల రవి,రాజకుమార్,వంకుడోత్ తిరుపతి,ఆలయ ఆర్చకులు వూరే శ్రీనివాస్ రావు,దునికి కొమురయ్య, జరుపుల బాలాజీ,కుచన కృష్ణ, గుగులోత్ రాజు,వంకుడోత్ రమేష్,చల్ల, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశానికి రక్షణ కవచం బీజేపీ

**మొగిలిచర్లలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం**

**పార్టీ జెండా ఆవిష్కరించిన డివిజన్ అధ్యక్షులు ల్యాదల్ల ప్రభాకర్**

గీసుగొండ ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ (సూర్య): భారతదేశానికి రక్షణ కవచం భారతీయ జనతా పార్టీ అని,భారతదేశంలో బీజేపీ అధికారంలో లేకుంటే కరోనా సమయంలో దేశంలో మరణాల సంఖ్య ఎక్కువగా ఉండేదని బీజేపీ 15 వ డివిజన్ అధ్యక్షులు ల్యాదల్ల ప్రభాకర్ అన్నారు.ఆదివారం 15వ డివిజన్ మొగిలిచర్లలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగ్ పార్టీ జెండా ను డివిజన్ అధ్యక్షులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసింది నరేంద్ర మోడీ అని,ఆర్టికల్ 370 రద్దు చేసి,త్రిబుల్ తలాక్ అయోధ్య భవ్య రామ మందిర నిర్మాణం,వక్స్ బోర్డ్ రద్దు చేసి సంబండ ప్రయోజనాలను ప్రధాని మోడీ కాపాడుతున్నారని అన్నారు.నరేంద్ర మోడీ జీవితాంతం రుణపడి ఉంటామని,అతడు ఒక అపర భీష్మ పితామహుడని,అభినవ వివేకానందుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కామ గోని,రఘుపతి, రాధారపు శివకుమార్,ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఆడెపు రమేష్,జిల్లా కౌన్సిల్ నెంబర్ బిల్లా రమేష్,సొసైటీ డైరెక్టర్పె లెంకలపల్లి స్వామి, మల్లికార్జున్,కునమల్ల రవి,బందెల రేణుక,నరిశెట్టి చంద్రమౌళి,



నామత బాజీ రామకృష్ణ,బిల్లా మల్లయ్య ,అల్లం రాజు, ఇప్ప శ్రీనివాస్,కొట్టే ప్రశాంత్,అవినాష్, రాచమల్ల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.అనంతరం డివిజన్ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలుపుతూ 45 సంవత్సరాలుగా పార్టీలో ఉన్న సీనియర్ నాయకులను ఘనంగా సత్కరించారు.

# భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం

వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 6 సూర్య మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ జెండా గ్రామ గ్రామానఆవిష్కరణ చేయడం జరిగింది. అదేవిధంగా వెంకటాపురం మండలంలో భారతీయ జనతా పార్టీ 45వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా పార్టీ దిమ్మ వద్ద జెండా ఆవిష్కరణ సీనియర్ నాయకులు సంక వేమ సుందర్ జిల్లా కార్యదర్శి అట్లూరి రఘురాం చేతుల మీదుగా జెండా ఎగరవేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో పార్టీ ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు సాధించిన విజయాల గురించి ప్రస్తావించారు అనంతరం వాజ్పేయి హయాం నుండి నేటి వరకు పార్టీ వెంకటాపురం మండలంలో సీనియర్ కార్యకర్తగా ఉన్న సంక వేమ సుందర్ ని పట్టు శాలువాతో ఘనంగా కార్యకర్తలందరూ





సన్మానించడం జరిగింది. మిఠాయిలు పంచి ఘనంగా వేడుక చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ మెంబర్ బొల్లె సునీల్, మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్, సీనియర్ నాయకులు మోదాల సంతోష్ కుమార్, బీజేవైఎం అధ్యక్షుడు నోముల శ్రీ కిషన్, ఉపాధ్యక్షుడు చిట్టెం ఈశ్వరరావు, బూత్ అధ్యక్షుడు తాడేటి జయరాం, కిసాన్ మోర్చా అధ్యక్షుడు తోట సతీష్, కుంజ నరేందర్, చిట్టెం మురళి, కోగిల శీను, మట్టి రమేష్, నాగేంద్రబాబు, కార్యకర్తలు తదితరులుపాల్గొనడం జరిగింది.

# చంద్రవెల్లి లో వైభవంగా సీతారాముల కల్యాణం

**రామనామ స్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణం**

మల్హార్, మార్చి 06 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి-పెద్దపల్లి సరిహద్దులోని తాడిచర్ల - ఖమ్మంపల్లి గ్రామాల మద్యగల మానేరు సమీపంలో ఉన్న కాకతీయుల ప్రాచీన ఆలయమైన శ్రీ చంద్రవెల్లి రామలింగే శ్వర స్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ ఇందారపు లక్ష్మి, వైస్ చైర్మన్ చిలుక రాధిక ల ఆధ్వర్యంలో శ్రీరామ నవమి సందర్భంగా ఆదివారం సీతారాముల కల్యాణ మహోత్సవం వేద పండితులు శివరామకృష్ణ శాస్త్రీ, రాజేందర్ శాస్త్రీల వేద మంత్రోచ్ఛరణలతో బాజా బజంత్రీలతో భక్తుల జయ






జయ ధ్వనుల మధ్య కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా వైభవోపేతంగా నిర్వహించారు. వదువరులైన శ్రీ సీతారామచంద్రులకు పట్టు వస్త్రాలు, పుస్తే మెట్టెలు సమర్పించి లోక కల్యాణార్థం సీతారాముల కల్యాణ తంతును వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం అంతా రామనామ స్మరణతో మార్మోగింది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, స్వీట్లు, పులిహోరా వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో తాడిచెర్ల, ఖమ్మంపల్లి గ్రామాల భక్తులతో పాటు, ఇరు జిల్లాలోని చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# కమనీయం రమణీయం రామయ్య కళ్యాణం

పలు చోట్ల కళ్యాణ వేడుకలు

భక్తులతో కోలాహలంగా ఆలయ ప్రాంగణం

మంగళ సూత్రం ను చూపెడుతున్న పురోహితులు రమేష్ శర్మ

కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తజనం



తొర్రూర్ ఏప్రిల్6 మేజర్ న్యూస్ (సూర్య): డివిజన్ కేంద్రం లో పలు భక్త మండల్లు, సంఘాల వారు శ్రీ సీతా రాముల కళ్యాణం ను ఘనంగా నిర్వహించారు. పాటిమీద ఉన్న సీతా రామమందిరం ప్రాంగణం వద్ద కల్యాణ వేడుకలు ఆదివారం ప్రాతఃకాల పూజ, ఉదయం9 గంటలకు జరుగగా, రామ మందిరం నుండి మంగళ వాయిద్యాలతో శ్రీ సీతారామచంద్రుల ఉత్సవ మూర్తులతో ఊరేగింపు గా బయలుదేరి ఉదయం 11 గంటలకు శివాలయం దగ్గర ఎదురుకోలు కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. అనంతరం పాటిమీద సీతారామ మందిర ప్రాంగణంలో అభిజిత్ శుభలగ్న ముహూర్తమున శ్రీ సీతారాములకళ్యాణ మహోత్సవం పురోహితులు కొల్లావజ్జుల రమేష్ శర్మ రేణుకుంట్ల శివ, కళ్యాణం ను స్వామి వారి ప్రవర, కంకణ యజ్ఞపవిత, ధారణ జీలకర్ర బెల్లం, మంగళ సూత్రం ధారణ, తల్లాంబ్రాలు వివాహ తంతును, వేద మంత్రాల తో ఘనంగా నిర్వహించారు.క్యూలైన్ లో స్వామివారి అక్షింతలు, తీర్థ ప్రసాద వితరణ చేశారు.సాయంత్రం హవనం






పూర్ణాహుతి, సాయం త్రం 6 గంటల నుండి శ్రీ సీతారామ చంద్రమూర్తి సపరివార సమేతంగా పట్టణ ప్రధాన వీధిలో ఊరేగింపు కార్యక్రమంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలో వ్యాపారస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో 'నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతు పట్టణం లో భక్తి భావాన్ని పెంచుతూ శ్రీ సీతా రాముల కళ్యాణంను వ్యాపార వర్గ సంస్థ ఎన్నో ఏళ్ళు గా నిర్వహించడం అభినందనీ యం అన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు, మచ్చ సురేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి, సహకరించిన వ్యాపారస్తులకు పుర ప్రముఖులకు దాతలకు కార్యక్రమ విజయవంతానికి సహకరించిన భక్తజనానికి, పోలీస్ సిబ్బందికి వందేమాతరం ఫౌండేషన్ వారికి లిటిల్ ఫ్లవర్ స్కూల్ యాజమాన్యానికి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్, గణేష్, సంఘం ప్రధాన కార్యదర్శి, కోశాధికారి , తల్లాడ హీరాధర్ చిదురాల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు చలువాది సత్యనారాయణ, పెరుమాళ్ళ చక్రపాణి ,సలహా కమిటీ సభ్యులు మచ్చ లక్ష్మయ్య పంజాల ఉపేందర్,బోనగిరి శంకర్ సహాయ కార్యదర్శులు, వాఖ్యత ఇమ్మడి రాంబాబు,మాజీ అధ్యక్షులు సలహా కమిటీ భాధ్యులు వివిధ వ్యాపార సంస్థల ప్రతినిధులు పురప్రముఖులు మహిళలు,పోలీస్ సిబ్బంది, సుమారు ఆరు వేల మంది భక్తులు పాల్గొన్నారు. భక్తి సంగీత విభవరి, చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నాయి. శ్రీరామనామంతో ప్రాంగణం మారుమోగింది. అదే విధంగా పట్టణం లో స్వామివివేకానంద యువజన



సంఘం ఆధ్వర్యంలో శివాలయంలో నిర్వహించిన సీతా రాముల కళ్యాణంను సీనియర్ అర్చకులు ఓలేటి యాదగిరి చార్యులు కళ్యాణం నిర్వహించారు..సంఘం మాజీ అధ్యక్షులు వజీనేపల్లి అనిల్ కుమార్, మాజీ ఎంపీపీ కర్నే సోమయ్య దంపతులు, కుర్ర శ్రీనివాస్, గట్టు కమలాకర్, తేరాల సోమేశ్వర్, తో పాటు బుద్ద శేఖర్, చర్వీరాల కిరణ్ పాల్గొనగ, మురళి కృష్ణ మందిరం లో జరిగిన వేడుకల్లో ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారు. మండల, పట్టణ ఆర్య వైశ్య సంఘం, ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో ప్రొద్దుటూరు గౌరీశంకర్ సామరామూర్తి బిజ్జల అనిల్,మచ్చ సోమయ్య, మెహన్ రెడ్డి,రమేష్ జమున, బెజ్జాల నవీన్ దారం మధు కిరణ్, పురోహితులు గీతాచార్యులు, పాల్గొన్నారు. టీచర్స్ కాలనిలో వినాయక అసోసియేషన్ నిర్వహించిన కళ్యాణ వేడుకలో,యాకయ్య, విజయ్, దుబ్బ తండా వద్ద హనుమాన్ దేవాలయం లో శ్రీ సీతా రాముల కల్యాణమును ఆయా సంఘాల బాధ్యులు ఘనంగా నిర్వహించారు.



## భారత రాజ్యాంగాన్ని పరిరక్షించే బాధ్యత అందరిది

### పెద్దంపల్లి గ్రామంలో ఘనంగా

### జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్

టేకుమట్ల ఏప్రిల్ 06 మేజర్ న్యూస్ సూర్య: భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించే బాధ్యత అందరిపై ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. పెద్దంపల్లి గ్రామంలో జరిగిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం గ్రామ శాఖ అధ్యక్షులు గోనే శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ గారు హాజరై మాట్లాడుతూ జాతీయ నాయకత్వం, రాష్ట్ర నాయకత్వం, ఆదేశానుసారం మండలంలోని పెద్దంపల్లి గ్రామంలో జై బాపు ,జై భీమ్ ,జై సవిందాన్ కార్యక్రమానికి మండల, గ్రామ నాయకుల హాజరై ఈ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది .ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం దేశంలో అన్నివేయబడుతున్న భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ రాజ్యాంగం అమలను కొనసాగిస్తూ, ప్రతి కుల ,వర్గాన్ని ప్రేమిస్తూ మనుషుల మధ్య కులాల పేరిట, మతాల పేరిట చిచ్చు పెడుతున్నటువంటి కేంద్ర ప్రభుత్వం యొక్క మొండి వైఖరిని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి ధోరణి వ్యతిరేకిస్తూ రాజ్యాంగాన్ని మహాత్మా గాంధీ , అంబేద్కర్ రచించి అమలుపరచి నటువంటి విధానాలకూ భంగం వాటిల్లకుండా శాంతియుత మార్గం గానే భారత రాజ్యాంగాన్ని పరిరక్షిస్తూ, కుల మత తారతమ్యాలను రాకుండా ప్రజలంతా ఐకమత్యంగా ఉండాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బండి రవి, ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, బ్లాక్ ప్రధాన కార్యదర్శి బొల్లికొండ రాజయ్య, సతీష్ రావు, దాసరి కుమార్, శాస్త్రాల సుధాకర్, సీనియర్ నాయకులు కొండయ్య , చిట్యాల శ్రీనివాస్, బూడిద సరోత్తం,చిట్యాల భద్రయ్య, శాస్త్రాల సమ్మయ్య, చిట్యాల మల్లయ్య, బేతు రాజు, బేతు మల్లయ్య, ఈర్ల రాజు, కొడారి రాజు, యూత్ అధ్యక్షులు పాక హరీష్, ప్రవీణ్ రావ్, శాస్త్రాల సారయ్య, రాం సారయ్య, జక్కుల చేరాలు, శాస్త్రాల సదయ్య, చిట్యాల సమ్మయ్య, కోడారి కిరణ్, బోయిని సురేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## అయ్యప్ప స్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణం

నర్సంపేట, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం వేడుకను వేద పండితులు నిశాంత్ శర్మ సీతారాముల కళ్యాణం గురించి భక్తులకు వివరిస్తూ కళ్యాణం జరిపించారు. ఈ కార్యక్రమంలో శింగిరికొండ రజిని మాధవ శంకర్ గుప్త , బొద్దుల త్రివేణి దివాకర్, చింతల కమలాకర్ రెడ్డి, కందికొండ తిరుపతి అప్పల కుమారస్వామి, దొడ్డ రవీందర్ గుప్తా, దేవునూరి అంజయ్య గుప్తా శ్రీరామ్ ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, వజినేపల్లి వెంకటేశ్వర్లు శారద, ఇరుకుల్లా వీర లింగం, పిన్న రామనాథం, సింగరకొండ వేణుగోపాల్, అనంతుల రామనారాయణ, పాలకుర్తి శ్రీనివాస్, వజినేపెల్లి శ్రీనివాస్, దొడ్డ వేణు, మల్యాల రాజు, కార్తీక్ ,కిరణ్, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఊరూరా సీతారాముల కళ్యాణం

### భక్తితన్మయత్వంతో కళ్యాణం వీక్షించిన ప్రజలు

### తలంబ్రాలతో మొక్కులు చెల్లించుకున్న భక్తులు


### ఆలయాల వద్ద మహా అన్నదాన కార్యక్రమాలు

ములుగు రూరల్, ఏప్రిల్ 06 ( మేజర్ న్యూస్ సూర్య) : శ్రీరామ నవమిని పురస్కరించుకొని ఊరూరా శ్రీ సీతారామంచంద్రుల కళ్యాణమహోత్సవం జరిగింది. గ్రామాల్లోని రామాలయాలు, ఆంజనేయస్వామి ఆలయాల్లో వైభవంగా కళ్యాణమహోత్సవాన్ని నిర్వహించి భక్తితన్మయత్వంలో మునిగి పోయారు.కళ్యాణమహోత్సవం అనంతరం ఆలయాలవద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ములుగు జిల్లా కేంద్రంలోని మారుతీనగర్‌లో శ్రీ సీతారామాంజనేయస్వామి (శ్రీ క్షేత్రం) సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. గోటి తలంబ్రాలతో ఆలయ ప్రధాన అర్చకులు శేషాచార్యులు వేదమంత్రాల నడుమ కళ్యాణతంతును నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామివారికి పలు వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు బెల్లం పానకం, ప్రసాదం అందజేశారు. శ్రీక్షేత్రంవద్ద భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు గండ్రకోట






కుమార్, బండారు మోహన్ కుమార్, కొత్తపల్లి బాబురావు, తోట తిరుపతి, ఒజ్జెల లింగన్న, సల్వాల శ్రీనివాస్, సుతారి సతీష్, బైకాని సాగర్, గొర్రె అంకూస్, బాషబోయిన మహేందర్, ఓదెల రమేష్, మాలగామ, తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు నిర్వహించగా ప్రజలు మంగళహారతులు పట్టి నీళ్లారగించారు. అదేవిధంగా పత్తిపల్లి రోడ్డులోని శ్రీ కోదండరామాలయంలో ప్రధాన అర్చకులు సముద్రాల శ్రీనివాసాచార్యులు సీతారాముల కళ్యాణం జరిపించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు, కళ్యాణం చూసేందుకు తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్స వ కమిటీ అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి, దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, ఆవుల ప్రశాంత్ రెడ్డి, బాణాల రాజ్ కుమార్, గట్ల శ్రీనివాస రెడ్డి, చిన్నా, రవిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బండారుపల్లిలో శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయకమిటీ అధ్యక్షులు అక్కల రవి, పెండెం బిక్షపతి, చంద్రగిరి కుమార్ గౌడ్, కొండి సాంబశివ, సముద్రాల వీరస్వామితోపాటు గ్రామ పెద్దలు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయకమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాదాన్ని గ్రామస్థులకు అందజేశారు.







# రాజ్యాంగం పుస్తకం కాదు పవిత్ర గ్రంథం

### రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### జిల్లా కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

భూపాలపల్లి సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 06 మేజర్ న్యూస్ సూర్య: రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేడ్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప గొప్ప వ్యక్తుల ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి పట్టణంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆద్వర్యంలో నిర్వహించారు పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాపూజీ, అంబేడ్కర్, రాజ్యాంగం చిత్రపటాలకు ఎమ్మెల్యే పూల మాల వేసి యాత్రను ప్రారంభించారు. యాత్ర అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ



కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేడ్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు.



పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేడ్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబేడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ యాత్రలో ఎమ్మెల్యే వెంట పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

గీసుగొండ ఏప్రిల్ 06 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీరామ నవమిని పురస్కరించుకొని ఆరెపల్లి వీరాంజనేయ స్వామి దేవాలయంలో భక్తి శ్రద్ధలతో వేడుకలు జరిపారు.ఈ సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అర్చకులు మోహన్ శర్మ వైభవంగా నిర్వహించారు. దేవాలయ కమిటీ చైర్మన్ అల్లూరి రాజారాం రెడ్డి,సభ్యులు ఎలుకుర్తి వేణుగోపాల స్వామి,బొమ్మినేని నారాయణ రెడ్డి,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.ఎలుకుర్తి, ఆరెపల్లి గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు.

## అంతక్రియలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



కాటారం ,ఏప్రిల్ 06, మేజర్ సూర్య న్యూస్: రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందిన ఉప్పలయ్య అంత్యక్రియల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. శనివారం కాటారం భూపాలపల్లి 353 సి జాతీయ రహదారి బయ్యారం క్రాస్ వద్ద జరిగిన రోడ్ యాక్సిడెంట్లో కాటారం మండలం గారెపల్లి కి చెందిన అల్యూమినియం బోళ్ల వ్యాపారి పస్తం ఉప్పలయ్య రోడ్డు యాక్సిడెంట్లో గాయపడి మృత్ చెందారు. దినచర్యల భాగంగా వ్యాపారానికి పోయి వస్తున్న సమయంలో ఇన్నోవా వెహికల్ ద్విచక్ర వాహనం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉప్పలయ్య గాయపడ్డాడు. వెంటనే బంధువులు వరంగల్ తరలిస్తున్న తరుణంలో మార్గమధ్యంలోనే మృతి చెందారు. ఆదివారం స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించగా ఉప్పలయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతక్రియల కార్యక్రమంలో కాటారం ఎంపీపీ సమ్మయ్య, కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, విలేకరి గంట దేవదాస్ లు పాల్గొన్నారు.



# వికాసిత్ భారత్ నిర్మాణమే బీజేపీ లక్ష్యం

### బీజేపీ రాష్ట్ర నాయకులు - డాక్టర్ కాళీ ప్రసాద్ రావ్

### గీసుగొండలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గీసుగొండ ఏప్రిల్ 06 మేజర్ న్యూస్ (సూర్య): వికాసిత్ భారత్ నిర్మాణమే బీజేపీ లక్ష్యమని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావ్ అన్నారు.భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం బీజేపీ రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు,గీసుగొండ మండల అధ్యక్షులు చొక్కం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జెండాను ఎగరవేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కాళి ప్రసాద్ మాట్లాడుతూ చిట్టచివరి పేదల సంక్షేమమే లక్ష్యంగా అంత్యోదయ విధానంతో ఏకాత్మక మానవతావాదం ఆచరణగా ఆర్థిక,సాంస్కృతిక జాతీయవాదమే సిద్ధాంతంగా సర్వస్పర్శి – సర్వవ్యాపిగా దేశవ్యాప్తంగా నలుమూలల విస్తరించి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా,దేశహితం కోసం బీజేపీ పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి కొనాయిమాకుల బూత్ అధ్యక్షులు అధ్యక్షులు కాందారి మురళి,జిల్లా కార్యదర్శి కూతురు రాజు, అసంబ్లీ కన్వీనర్ ముల్కప్రసాద్,ఇంచార్జ్ ఎండీ



రహమతుల్లా,ఎంబడి రాజశేఖర్, గాధం రాజేందర్,గాధం శ్యామ్, బూర సందీప్, గట్ల బిక్షపతి,కోటి,మోహనరావు, కొమ్మెరా మని,వివిధ గ్రామాల కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్వేతార్క లో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం



వరంగల్ లీగల్ ఏప్రిల్ 6: మేజర్ న్యూస్ (సూర్య): కాజీపేట శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ ప్రాంగణంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వైభవోపేతంగా ఆదివారం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని దేవాలయ వైదిక కార్యక్రమ నిర్వాహకులు, ప్రధాన అర్చకులు రాధాకృష్ణ శర్మ, సాయి కృష్ణ శర్మ సహా వైష్ణవ దేవాలయ అర్చకులు టం టం దయాకర్ స్వామి ఆధ్వర్యంలో వేదయుక్తంగా, మంత్రోచ్చారణల మధ్య అభిజిత్ లగ్నమందు కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ దంపతులుగా పాల్గొని స్వామివారికి వస్త్రాలు అందించారు. హనుమకొండ అభయ హాస్పిటల్ అధినేత వైద్యం రాజగోపాల్ దంపతులు కళ్యాణంలో పాల్గొన్నారు.శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. దేవాలయ ప్రాంగణమంతా భక్తుల రామనామ స్మరణతో, శ్రీరామ భజనలతో మార్మోగింది.అనంతరం ఆలయ ప్రాంగణంలోని అన్నపూర్ణ భవన్ లో భక్తులకు అన్నదానాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్త, ఇంచార్జ్ రాజమోహన్, సునంద అరుణ లక్ష్మీ కల్పన ఉమారాణి లక్ష్మి సీనమ్మ సుప్రజ అంజనీప్రియ భాగ్యలక్ష్మి రమాదేవి సులోచన రజిత వరికోల్ సాయి పాక పవన్ కుమార్ సాత్విక్ వెంకట సాయి తేజ రాజేష్ ఖన్నా అరుణ్ రెడ్డి తుమ్మ శ్రీనివాస్ గౌతమ్ నాగరాజు వేణు సత్య ప్రకాష్ రాంప్రకాష్ దేవాలయ సిబ్బంది మేనేజర్ లక్క రవి అసిస్టెంట్ మేనేజర్ దుర్గం సుదీర్ పిఆర్ఓ మనీ, గంటా శ్రీనివాసరావు పద్మ వనమాల నాగమణి వీరేందర్ తదితరులు అన్నదాన నిర్వహణలో తమ సహకారాన్ని అందించారు.



# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

### మండల పార్టీ అధ్యక్షులు బడితెల రాజయ్య

### రుద్రారం లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభం

మల్హార్, ఏప్రిల్ 06 మేజర్ న్యూస్ సూర్య : పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితెల రాజయ్య అన్నారు. ఆదివారం మండలంలోని రుద్రారం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సన్నబియ్యం పథకం ప్రభుత్వం అమలు చేస్తున్నందుకు ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు మండల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రగిరి సంపత్, మాజీ వార్డ్ సభ్యులు చిగురు సదయ్య, చంద్రమోహన్, చంద్రగిరి అశోక్, పగడాల లింగయ్య, అల్లాడి సురేష్, గాదె గట్టయ్య, నగరపు ప్రభాకర్, జడి రాజయ్య, జాడి సమ్మయ్య, జాడి మహేష్, చిగురు శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

### శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాలు

### అధిక సంఖ్యలోతరలివచ్చిన భక్తజనం

వెంకటాపురం నూగూరు, ఏప్రిల్ 6 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా





వెంకటాపురం, మండలం లో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలుఘనంగా జరిగింది. శ్రీ సీతారాముల మందిరాలతో పాటు గ్రామాల్లో శ్రీ ఆంజనేయ స్వామి మందిరాల వద్ద శ్రీరామనవమి ఉత్సవాలు



ఘనంగా జరిగాయి వెంకటాపురం మండల కేంద్రంలోని , జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ వద్ద, అప్పాల వారి వీధితో పాటు, బెస్త గూడెం గ్రామంలోని శ్రీరామ టెంపుల్ తో పాటు, శ్రీ రామ మందిర్ లలో స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని కనులారా తిలకించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఆయా కమిటీ ల వారు భక్తులకువడపప్పు, పులిహార ప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయ కమిటీ వారు భక్తులకు ఈ సందర్భంగా కళ్యాణం అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరు మహోత్సవాలకు భక్తులు అధిక సంఖ్య లో హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. జరిగింది





# జిల్లా కేంద్రంలో వైభవోపేతంగా సీతారాముల కళ్యాణం


### నేత్రపర్వంగా కళ్యాణ క్రతుల నిర్వహణ

### ఆలయాలకు కళ్యాణ శోభ

### కళ్యాణమహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 06 మేజర్ న్యూస్: జిల్లా కేంద్రంలో సీతారాముల కళ్యాణం ఘనంగా జరిగింది పట్టణ, పల్లె ప్రాంతాలు తేడా లేకుండా అద్భుతంగా సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా భూపాలపల్లి పట్టణంలోని సుభాష్ కాలనీ శ్రీ సీతారామచంద్ర స్వామి తిరు కల్యాణ మహోత్సవంతో పాటు శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయంలో జరిగిన శ్రీ సీతారామచంద్ర





స్వామి వారి కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ నిర్వాహకులు, అర్చకులు పూర్ణకుంభంతో వేదమంత్రోచ్చరణల మధ్య ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు ఘన స్వాగతం పలికారు. మొదటగా ఆలయంలో రూ.20 లక్షల సిడిపి నిధులతో కల్చరల్ హాల్ కు మరమ్మతు పనులు పూర్తి కాగా వాటిని ప్రారంభించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం మండలంలో ఏర్పాటు చేసిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాల కోర్చిన సీతారాముల ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవనం సాగించాలని ఎమ్మెల్యే కోరుకున్నారు. ఈ వేడుకలల్లో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా రాములోరి కళ్యాణం

### రామాలయంలో ఘనంగా

### శ్రీరామనవమి వేడుకలు

నెక్కొండ ఏప్రిల్ 6: నెక్కొండ మండలంలో శ్రీరామనవమి వేడుకలు ఆదివారం ఘనంగా సాగాయి. మండలంలోని వివిధ గ్రామాలలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవ క్రతువు కన్నుల పండుగ సాగింది. నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కొలువుదీరిన హనుమత్ లక్ష్మణ సమేత సీతారామచంద్రస్వామి గారికి ఉదయమే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికపై సీతారామచంద్రస్వామి కళ్యాణ ఉత్సవాన్ని ఆలయ అర్చకులు బివియన్ శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి డైరెక్టర్లు ప్రభాకర్,గణేష్, అనిల్ ,హైమా శ్రీనివాస్ పూజారి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. అలాగే స్థానిక బొడ్రాయి దగ్గర ఆంజనేయ స్వామి దేవాలయంలో రాములోరి కళ్యాణం ఘనంగా సాగింది. స్థానిక పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమతు లక్ష్మణ సమేత సీతారామచంద్ర స్వామికి పూజలు చేసి ప్రసాద పంపిణీ చేశారు. గన్ను సోదరులు బస్టాండ్ కూడలిలో వేద పండితులు శ్రవన్ శాస్త్రి ఆధ్వర్యంలో సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.రెండు దేవాలయాల్లో దాసరి స్రవంతి శ్రీనివాస్ దంపతులు మహా అన్నదాన వితరణ చేశారు. మండలంలోని గుండ్రపల్లి సీతారామాంజనేయ స్వామి దేవాలయంలోనూ కళ్యాణ క్రతువు కనుల పండుగ సాగింది ఆలయ అర్చకులు అనుముల గోపాలకృష్ణమూర్తి శర్మ, వేద పండితులు నిఖిల్ శర్మ ఆధ్వర్యంలో సాగిన కళ్యాణంలో ఆలయ కమిటీ చైర్మన్ కనపర్తి రమేష్ కోశాధికారి అంజన్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. వల్లెం కిషన్ రెడ్డి బొల్లం శివకుమార్ రాజ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# అంగరంగవైభవంగా సీతారాముల కళ్యాణం

### వేద మంత్రోఛ్ఛరణలతో బాజా బజంత్రీలతో కళ్యాణం కమనీయం

మల్హార్, ఏప్రిల్ 06 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని వెంకటేశ్వర స్వామి ఆలయం, ఏఎమ్మార్ ఓసిపి ఆవరణలో ఉన్న ఆలయంలో అలాగే ఎడ్లపల్లి షిర్డీ సాయిబాబా ఆలయాల్లో శ్రీరామ నవమిని పురస్కరించుకుని ఆదివారం శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణ క్రతువును వేద పండితులు శాస్త్రోక్తంగా వేద మంత్రోఛ్ఛరణలతో నిర్వహించారు. శ్రీ సీతారాములకు పట్టు వస్త్రాలు,





పుస్తే మెట్టెలు, ముత్యాల తలంబ్రాలతో జీలకర్ర బెల్లం అద్ది మాంగళ్యధారణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. భక్తుల రామ నామ స్మరణ నడుమ సీతారాముల కల్యాణం కన్నుల పండుగగా అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. భక్తులు కట్నకానుకలు, పాటు ఓడి బియ్యం, అర్చనలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదానం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్మార్ ఓసిపి అధికారులు, కార్మికులతో పాటు తాడిచర్ల, మల్లారం, పెద్దతూండ్ల, ఎడ్లపల్లి, కొయ్యూరు, వల్లెంకుంట గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# అన్నారంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పర్వతగిరి (ఏప్రిల్ 6) సూర్య న్యూస్: పర్వతగిరి మండలంలోని అన్నారం గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినో త్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు బుర్ర సంతోష్ కుమార్ పార్టీ జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కుసుమ యాకాంబ్రం మాట్లాడుతూ జన సంగ్ నుంచి 1980, ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారి వాజ్పేయి, ఎల్కే అద్వాని ఆధ్వర్యంలో బీజేపీగా అవతరించిం దన్నారు. అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం జరిగిందనీ, ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిం దని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్,ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినోద్,సీనియర్ నాయకులు బత్తిని జలంధర్, మండల యువ మోర్చా అధ్యక్షులు గొల్లపల్లి సంతోష్ కుమార్, స్వామి వివేకానంద సేవా సమితి అధ్యక్షులు చేబెల్లి మహేందర్, చీమల భిక్షపతి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





# చూడ ముచ్చటగా రాములోరి కళ్యాణం



మంగపేట, ఏప్రిల్ 6, సూర్య(మేజర్ న్యూస్): ములుగు జిల్లా మంగపేట మండలంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాడ వాడల్లో నవమి పందిర్లు వేసి స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకను శోభయమానంగా జరిపారు. ముఖ్యంగా తిమ్మంపేట, రాజుపేట, రమన క్కపేట తదితర గ్రామాల్లోని రామలయాల్లో సీత రాముల విగ్రహాలను పట్టు వస్త్రాలతో అలంకరించి కల్యాణ క్రతువును శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు సమర్పించుకున్నారు.

# ధర్మ రావు పేటలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

గణపురం రూరల్ ఏప్రిల్ 06 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ధర్మరావుపేట శివాలయంలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి వేడుకల సందర్భంగ ఆలయ కళ్యాణ మంటపంలో ఆదివారం ఉదయం 10:30 గంటలకు పుష్యమి నక్షత్రం మిథున లగ్నంలో పచ్చని పందిల్లో వరుడు వైపు ఆకుల సుభాష్ కుటుంబం నిలువగా వధువు కుటుంబంగా కన్న రాజన్న కుటుంబం ప్రతి సంవత్సరం అనవయితీగా కళ్యాణ క్రతువులు నిర్వహించారు శివాలయం అర్చకులు లంక రాజేశ్వరరావు శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛారణల మధ్య శ్రీ





సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవం తిలకించేందుకు గ్రామస్తులు, వివిధ గ్రామాల నుంచి,భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా రామనామ స్మరణంతో మార్మోగింది. సీతారాముల కళ్యాణ వేడుకను కనులారా వీక్షించి భక్తులు తన్మయత్వం పొందారు. ఈ కార్యక్రమం శ్రీ ఉమామహేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం తో పాటు సాయంకాలం పుర విధుల్లో ఊరేగింపు కార్యక్రమం కోలాటలతో భక్తి పాటలతో కార్యక్రమం కొనసాగింది.

# రమణీయం.. రాములోరి కళ్యాణం

నర్సింహులపేట,ఏప్రిల్ 6 సూర్య మేజర్ న్యూస్.మండల కేంద్రంతో పాటు రామన్నగూడెం, బొజ్జన్నపేట, పడమటిగూడెం,కొమ్ములవంచ, పెద్దనాగారం గ్రామాల్లో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు నర్సింహులపేట గ్రామంలో శ్రీ యోగానంద లక్ష్మీ నారసింహస్వామి దేవాలయంలో శ్రీరామ నవమిని పురస్కరించుకొని జై హనుమాన్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత రమణీయంగా జరిగింది. ముందుగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసి అలంకరించిన కళ్యాణ వేదికపై వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య అభిజిత్ లగ్నంలో శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండువుగా జరిగింది.కళ్యాణానికి ముందుగా ఉత్సవ





మూర్తులను ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించారు.గ్రామస్తులు కొండబత్తిని జగదీశ్వర్ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు,అలువాల నవీన్ దంపతులు పుస్తే మెట్టెలు సమర్పించారు.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణ ఘట్టాన్ని తిలకిస్తూ రామనామ స్మరణతో ప్రాంగణం మార్మోగింది. జీలకర్ర బెల్లం ఘట్టాన్ని భక్తులు కనులారా వీక్షించారు.కళ్యాణ ఘట్టం సమయంలో మాంగాల్యాన్ని కళ్ళకు అద్దుకొని వారి భక్తిని చాటుకున్నారు.శ్రీ యోగానంద లక్ష్మి నారసింహస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ కుమారాచార్యులు,శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రధానార్చకులు దేవేంద్ర శర్మ ఆధ్వర్యంలో మాంగల్య ధారణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

అనంతరం దాతల సహకారంతో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.సాయంత్రం పురవీధుల్లో రథోత్సవాన్ని ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో జై హనుమాన్ కమిటీ సభ్యులు అలువాల నవీన్,అనుమండ్ల వెంకట్ రెడ్డి,బొల్లం రమేష్ బాబు,కొండబత్తిని జగదీశ్వర్,కల్లెడ మధు,బండి రమేష్,కొండబత్తిని రవికుమార్,ఈరగాని ముత్తయ్య,కొండ్రెడ్డి క్రాంతి రెడ్డి, కడుదుల రామకృష్ణ,పొన్నం శ్రీకాంత్,చౌడవరపు శ్రీనివాస్,గౌని ఉపేందర్, గౌని భిక్షం,మంచినీళ్ల రఘు,గుండాల బిక్షం,కొండ్రెడ్డి యాకుబ్ రెడ్డి,ఎరాగి వెంకన్న,ఎల్లావుల యాకన్న, బొజ్జన్నపేటలో భక్త బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







## శ్రీరామనవమి సందర్భంగా పట్టాభిరామాలయంలో మహా అన్నదానం

గణపురం, రూరల్ ఏప్రిల్ 06 మేజర్ న్యూస్ సూర్య: శ్రీరామనవమిని పర్వదినాన్ని పురస్కరించుకుని గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆదివారం గణపురం వాస్తవ్యులు పింగిలి రమేష్ రెడ్డి సూర్యమ్మ,ల కుమారుడు,కోడలు పింగిలి సాధన రెడ్డి, దీప్తి దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏడు శ్రీరామనవమిని పురస్కరించుకొని పింగిలి కుటుంబ సభ్యులు మహా అన్నదానం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. శ్రీరామనవమి సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులు కళ్యాణ మహోత్సవం అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం

కాటారం, ఏప్రిల్ 06, మేజర్ సూర్య న్యూస్: శ్రీరామనవమి వేడుకలు ఆదివారం మండలంలోని దామెర కుంట , కాటారంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయం, బయ్యారం, కొత్తపల్లి గ్రామాలలో వాడవాడలా ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామి దేవాలయాలకు ప్రజలు భక్తిశ్రద్ధలతో అత్యధిక సంఖ్యలో పోటెత్తారు. ప్రతి ఆలయంలోనూ అర్చక స్వాములు, ఆయా కమిటీల ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణాలు అత్యంత వైభవంగా జరిపించారు. ఈ కళ్యాణ ఘట్టాన్ని ప్రజలు ఆసక్తిగా





తిలకించి తరించారు. శ్రీరామ నామ జపంతో అంతా రామమాయంగా ఆ ప్రదేశం అంతా మారింది. దామరకుంట గ్రామంలో భక్తాంజనేయ స్వామి ఆలయం దగ్గర వేద పండితుల మంత్రోచారణలు, మంగళ వాయిద్యాల నడుమ సీతారామల కళ్యాణ మహోత్సవాలు కమనీయంగా జరిగింది. పలు దంపతులు హాజరై కళ్యాణ తంతు జరిపించారు. భక్తులకు భారీ ఎత్తున అన్న సామరాదన కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణం





దామెర:సూర్య(మేజర్ న్యూస్) శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం దామెర మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ లక్కిడి రాజు మాజీ సర్పంచులు దుబాసి కవిత రాజేందర్ మరియు పాండవుల బిక్షపతి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం జరిగినది. భక్తుల రాకతో ఆలయమంతా కిక్కిరిసి కళకళలాడుతుంది. ఉదయం నుండే గ్రామ ప్రజలు కళ్యాణ మహోత్సవం కార్యక్రమం వీక్షణకై బారులు తీరారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో దేవదేవుని మొక్కులు సమర్పించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ లక్కిడి రాజు సకల సౌకర్యాలు కల్పించి విజయవంతం చేసిన ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి



కాజీపేట ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండలం లోని మడికొండ చౌరస్తాలో దువ్వ కొమురమ్మ జ్ఞాపకార్థం పిఏసిఎస్ డైరెక్టర్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడమైనది. ఈ చలివేంద్ర కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, మెట్టుగుట్ట రామాలయం చైర్మన్ పల్లపు అర్జున్, మెట్టు రామలింగేశ్వర ఆలయ చైర్మన్ పైడిపాల రఘు చందర్, ధర్మకర్తలు సంపత్ రెడ్డి, ఉపేందర్, వెంకటస్వామి, రమేష్, ఖమ్మం రాజు, బిల్లా రవీందర్, దువ్వ చిన్న కుమార్, దువ్వ విజయ్, వాస్కుల నాగరాజు, శ్రీను, శివ, బాబు, కృష్ణా మురళి, కొప్పుల నవీన్, వినయ్ చంటి శంకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం వల్మిడి రాములోరి కళ్యాణం







### పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
### హాజరైన నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి
### మహా అన్నదానం చేసిన హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్
### కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన అధికారులు
### భారీగా తరలివచ్చిన భక్తులు

పాలకుర్తి ఏప్రిల్ 06మేజర్ న్యూస్ (సూర్య)వాల్మీకి నడియాడిన నేల వల్మిడి(వాల్మీకి పురం) గుట్టపై కొలువై ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం ఘనంగా జరిగింది. స్వామి వారి కళ్యాణానికి స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి తో కలిసి హాజరు పట్టు వస్త్రాలు సమర్పించారు. మరో భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన వల్మిడికి భక్తులు పోటెత్తారు. దేవాలయ క్యూలైన్లలో వేలాది మంది భక్తులు ఉదయం నుంచే బారులు తీరారు. హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సుమారు 10 వేల మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కళ్యాణానికి వచ్చిన భక్తులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. మరో భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన వల్మిడిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇదే విషయమై సీఎం రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలంతా పాడి పంటలు బాగా పండి, అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మరింత అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓ డీఎస్ వెంకన్న, ఆలయ ఈవో మోహన్ బాబు,పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య మంజుల,వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య,పాలకుర్తి తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ రాములు, మిషన్ భగీరథ డి ఈ సంధ్య, ఏ ఈ ప్రశాంతి, పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సైలు దూలం పవన్ కుమార్, లింగారెడ్డి,పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరాగాని కుమారస్వామి, సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ ఎంపీపీ లు గడ్డం యాక సోమయ్య, కారుపోతుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు వీరమనేని యాకాంతరావు, పోగు శ్రీనివాస్, గాదెపాక భాస్కర్, బైకాని ఐలేష్,తాళ్ల సోమనారాయణ, భూమా రంగయ్య, వలిమిడి దేవస్థాన సిబ్బంది ఓం ప్రకాష్, నవీన్ మరియు అధికారులు, స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**వల్మిడి శ్రీ సీతారాముల కళ్యాణం వేళ ఆపశృతి**

వల్మిడీ శ్రీ సీతా రామచంద్రస్వామి కళ్యాణా అనంతరం భక్తులు భోజనశాల ప్రాంగణంలో సూడి గాలి దుమారం బీభత్సం జరిగింది.భక్తులకు ఏర్పాటు చేసిన ఉచిత భోజన టెంట్లు కూలి భక్తులకు గాయాలయ్యాయి. పెద్ద వంగర మండలం గంట్లకుంట గ్రామానికి చెందిన సంధ్యారాణి, చెన్నూరు గ్రామానికి చెందిన మనుశ్రీ అనే మహిళలాకు టెంట్లు రాడ్లు తలాలాపై పడితల పగిలి తీవ్ర రక్తస్రావం అయింది. పలువురి భక్తులకు తీవ్ర గాయాలయ్యాయి.వల్మిడి గ్రామానికి చెందిన వసురి మారమ్మ అనే మహిళకు తీవ్ర గాయాలతో అస్వస్థత గా ఉండడంతో పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడ అందుబాటులో అంబులెన్స్ లేక ప్రవేట్ వాహనంలో వారిని ఆసుపత్రికి తరలించారు.ఒక్కసారిగా భక్తులపై టెంట్లు కూలడంతో ప్రాణ భయంతో భక్తులు పరుగులు పెట్టారు.అక్కడ ఏర్పాటుచేసిన భోజనాలు నేలపాలు అయినాయి.అయినా అక్కడ అధికారులు పట్టించుకోలేదని భక్తులు వాపోయారు.

# శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు



కాజీపేట ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ (సూర్య) మడికొండ శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయ లో ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నందు అంగరంగ వైభోగంగా నిర్వహిస్తున్న శ్రీ సీతారాములు కళ్యాణ మహోత్సవం లో ప్రాంత ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. తొలుత గౌరవ ఎమ్మెల్యే నాగరాజు ని ఆలయ చైర్మన్ పరిపాల రఘు చందర్ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే నాగరాజు ని పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తిలకించిన అనంతరం ప్రధాన అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు ఎమ్మెల్యే నాగరాజు కి అందించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ కష్టసుఖాలను సమదృష్టితో చూడగలిగే స్థిత ప్రజ్ఞత, కర్తవ్య పాలన, ధర్మనిరతి మూర్తీభవించిన శ్రీరాముని చల్లని దీవెనలు రాష్ట్ర మరియు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల మీద ఉండాలని కోరుకుంటూ అందరికీ శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు. ఈ కార్యక్రమంలో టీపీసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, సీనియర్ నాయకులు కమ్మగొని ప్రభాకర్ గౌడ్, పోలపల్లి బుచ్చిరెడ్డి, ఆలయ చైర్మన్ పైడిపాల రఘు చందర్, కాజీపేట మండల అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్, డివిజన్ల అధ్యక్షులు కుర్ల మోహన్, వస్కుల నాగరాజు, కాంటెస్ట్ కార్పోరేటర్లు బైరీ లింగమూర్తి, వస్కుల శంకర్ మండల, డివిజన్, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హసన్పర్తి ఆర్ టి సి కాలనీలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం.





హసన్పర్తి, ఏప్రిల్ 06, (సూర్య). నగర పరిధిలోని 66వ డివిజన్ హసన్పర్తి ఆర్టిసి కాలనీలో ఆదివారం సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగినది. శ్రీరామ సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉదయం ఎదురుకోల్ల మహోత్సవం జరిగినది. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణతో శ్రీ సీతారామ కళ్యాణము కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం నుంచి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో హాజరై సీతారాముల కళ్యాణాన్ని కల్లారా తిలకించారు. కళ్యాణ మహోత్సవాన్ని 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే, రాష్ట్ర నాయకురాలు రావు పద్మ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి, పద్మశాలి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుండు ప్రభాకర్, ఎర్రగట్టు దేవస్థానం చైర్మన్ ఆరెల్లి వెంకటస్వామి, మాజీ మార్కెట్ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి లు తిలకించి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ రామ సేవ సమితి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కళ్యాణాన్ని తిలకించడానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం సాయంత్రం ఉత్సవ మూర్తులను గ్రామంలో ఊరేగించారు. మేళ తాళాల మధ్య డిజె సౌండ్ సిస్టంతో భక్తులు ఆనందోత్సాహాలతో నృత్యాలు చేశారు. దారి పొడవునా భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఉత్సవమూర్తులను కనులారా తిలకించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ సేవాసమితి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, ఆర్టీసీ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ.



హసన్పర్తి, ఏప్రిల్ 06, మేజర్ న్యూస్ (సూర్య).కిట్స్ వాకర్స్ అసోసియేషన్ తరుపున ప్రెసిడెంట్ నాగమళ్ళ సుధీర్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం హసన్పర్తి లోని వెంకటేశ్వరా స్వామి దేవాలయంలో, ఆర్టిసి కాలనీ రామాలయం దగ్గర భక్తులకు మజ్జిగ పాకెట్స్ పంపిని చేయడం జరిగింది. ముఖ్య అతిథి గా డిస్ట్రిక్ట్ 303 వాకర్స్ గవర్నర్ కూరాకుల భారతి పాల్గొనడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడతూ.. కిట్స్ వాకర్స్ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తున్నారని కిట్స్ వాకర్స్ డిస్ట్రిక్ట్ లోనే ముందజలో ఉన్నారన్నారు. వీరికి డిస్ట్రిక్ట్ సపోర్ట్ ఎప్పటికి ఉంటుంది అని ఇంకా అనేక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ నాగమళ్ళ సుధీర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో డూప్యూటీ గవర్నర్ పాపిశెట్టి శ్రీధర్. పీ ఆరో ఉపేందర్, కోశాధికారి గూడూరు లక్ష్మినారాయణ, సలహాదారు బోడ యుగేందర్, చెన్నూరి సత్యనారాయణ, మేకల ప్రకాష్ ఇంకా సభ్యులు పాల్గొన్నారు.

# పాలకుర్తి లో ఘనంగా భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పాలకుర్తి ఏప్రిల్ 06మేజర్ న్యూస్ (సూర్య)భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాలను ఎగరవేసి ఘనంగా నిర్వహించటం జరిగింది మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు మారం రవికుమార్ పార్టీ జెండాను ఎగరవేయగా ,వావిలాల గ్రామంలో జనగామ జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ పార్టీ జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తొలినాళ్లలో పార్లమెంటులో కేవలం రెండు సీట్లు ఉన్నటువంటి సందర్భంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి ఇందిరాగాంధీ భాజపాను హేళన చేస్తూ ఈ రెండు సీట్లతో మీరు ఏం సాధిస్తారు అని మాట్లాడిన సందర్భంలో అప్పటి భాజపా నేత అటల్ బిహారీ వాజ్పేయి గారు మాట్లాడుతూ ఈరోజు మేము కేవలం రెండు సీట్లు ఉన్నాం కావచ్చు కానీ ఏదో ఒక రోజు మా శిష్యులు వస్తారు మేము మీ స్థానం లకు, మీరు మా స్థానంలకు వచ్చేందుకు పార్టీ కార్యకర్తలు అందరూ కృషి చేస్తారని చెప్పడం జరిగిందని వారి మాటకు తగ్గట్టుగానే రోజురోజుకు కాంగ్రెస్ పరిస్థితి దిగజారుతూ, భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించడం గా కాకుండానే అత్యధిక స్థానాలతో పార్లమెంటులో అతిపెద్ద పార్టీగా ఉంటూ అధికారాన్ని చేపట్టిందని రాబోయే కాలంలో కూడా భారతీయ జనతా పార్టీ మాత్రమే అధికారంలో కొనసాగుతుందని భారతీయ జనతా పార్టీ కుటుంబ పార్టీ కాదని, ప్రజాస్వామ్య యుతంగా పార్టీ రాజ్యాంగ నిబంధనల ప్రకారం ముందుకు పోయే పార్టీ అని రోజురోజుకు పార్టీ కార్యకర్తలు అభిమానులు పెరుగుతున్నారు తప్ప తగ్గలేదని అన్ని వర్గాల ప్రజలు భాజపాను ఆదరించాలని రానున్న రోజుల్లో దేశంలోనే కాకుండా రాష్ట్రంలో కూడా అధికారంలోకి భారతీయ జనతా పార్టీ వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కడుదుల నిరంజన్ రెడ్డి, జిల్లా నాయకులు దుంపల సంపత్, కిసాన్ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ మంచినీళ్ల ఉపేందర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శిలు పెనుగొండ సోమేశ్వర్ ,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మామిళ్ళ వెంకన్న, కిసాన్ మోర్చా మండలాధ్యక్షులు మహేందర్, పాలకుర్తి పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్ ,యువ మోర్చా జిల్లా కార్యదర్శి రాణా ప్రతాప్,తండా వినయ్,పూజారీ రమాకాంత్,పిట్టల సైదులు, శ్రీనవాస్, మండల నాయకులు వావిలాల గ్రామ పార్టీ అధ్యక్షులు ముత్తినేని శ్రీనివాస్, బూతు అధ్యక్షులు పెంతల మహేందర్ పెండ్లి మహేందర్ సూడిద యాకన్నా, పిట్టల సైదులు, గ్రామ నాయకులు పెల్లి బిక్షం, ఎస్సీ మోర్చా నాయకులు ఇలవెల్లి యాకయ్య, రవి ,కర్రే యాకయ్య మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# గోవింద క్షేత్రము లో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం







పాలకుర్తి ఏప్రిల్ 06మేజర్ న్యూస్ (సూర్య)భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాలను ఎగరవేసి ఘనంగా నిర్వహించటం జరిగింది మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు మారం రవికుమార్ పార్టీ జెండాను ఎగరవేయగా ,వావిలాల గ్రామంలో జనగామ జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ పార్టీ జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తొలినాళ్లలో పార్లమెంటులో కేవలం రెండు సీట్లు ఉన్నటువంటి సందర్భంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి ఇందిరాగాంధీ భాజపాను హేళన చేస్తూ ఈ రెండు సీట్లతో మీరు ఏం సాధిస్తారు అని మాట్లాడిన సందర్భంలో అప్పటి భాజపా నేత అటల్ బిహారీ వాజ్పేయి గారు మాట్లాడుతూ ఈరోజు మేము కేవలం రెండు సీట్లు ఉన్నాం కావచ్చు కానీ ఏదో ఒక రోజు మా శిష్యులు వస్తారు మేము మీ స్థానం లకు, మీరు మా స్థానంలకు వచ్చేందుకు పార్టీ కార్యకర్తలు అందరూ కృషి చేస్తారని చెప్పడం జరిగిందని వారి మాటకు తగ్గట్టుగానే రోజురోజుకు కాంగ్రెస్ పరిస్థితి దిగజారుతూ, భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించడం గా కాకుండానే అత్యధిక స్థానాలతో పార్లమెంటులో అతిపెద్ద పార్టీగా ఉంటూ అధికారాన్ని చేపట్టిందని రాబోయే కాలంలో కూడా భారతీయ జనతా పార్టీ మాత్రమే అధికారంలో కొనసాగుతుందని భారతీయ జనతా పార్టీ కుటుంబ పార్టీ కాదని, ప్రజాస్వామ్య యుతంగా పార్టీ రాజ్యాంగ నిబంధనల ప్రకారం ముందుకు పోయే పార్టీ అని రోజురోజుకు పార్టీ కార్యకర్తలు అభిమానులు పెరుగుతున్నారు తప్ప తగ్గలేదని అన్ని వర్గాల ప్రజలు భాజపాను ఆదరించాలని రానున్న రోజుల్లో దేశంలోనే కాకుండా రాష్ట్రంలో కూడా అధికారంలోకి భారతీయ జనతా పార్టీ వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కడుదుల నిరంజన్ రెడ్డి, జిల్లా నాయకులు దుంపల సంపత్, కిసాన్ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ మంచినీళ్ల ఉపేందర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శిలు పెనుగొండ సోమేశ్వర్ ,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మామిళ్ళ వెంకన్న, కిసాన్ మోర్చా మండలాధ్యక్షులు మహేందర్, పాలకుర్తి పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్ ,యువ మోర్చా జిల్లా కార్యదర్శి రాణా ప్రతాప్,తండా వినయ్,పూజారీ రమాకాంత్,పిట్టల సైదులు, శ్రీనవాస్, మండల నాయకులు వావిలాల గ్రామ పార్టీ అధ్యక్షులు ముత్తినేని శ్రీనివాస్, బూతు అధ్యక్షులు పెంతల మహేందర్ పెండ్లి మహేందర్ సూడిద యాకన్నా, పిట్టల సైదులు, గ్రామ నాయకులు పెల్లి బిక్షం, ఎస్సీ మోర్చా నాయకులు ఇలవెల్లి యాకయ్య, రవి ,కర్రే యాకయ్య మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం





కాజీపేట ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట పట్టణం 63 డివిజన్ జూబ్లీ మార్కెట్ లో గల దక్షిణముఖ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు జాగల్లపుడి శ్రీనివాస శర్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నాము. ఈ కళ్యాణం మహోత్సవానికి కాజీపేట లో ఉన్న దుకాణ వ్యాపారస్తులు కుటుంబ సమేతంగా హాజరై రాములవారి కళ్యాణాన్ని కనులారా వీక్షించి ధరించడం జరుగుతుంది. కళ్యాణ మహోత్సవం అనంతరం వడపప్పు, రామరసం భక్తులకు తీర్థ ప్రసాదంగా అందించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని అన్నారు.

## భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న డా. రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట పట్టణం 24వ వార్డులో 164 వ బూత్ అధ్యక్షులు చిలువేరు అన్వేష్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.దీనికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని బిజెపి జెండాను ఎగరవేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మాట్లాడుతూ చిట్టచివరి పేదల సంక్షేమమే లక్ష్యంగా అంత్యోదయ విధానంతో ఏకాత్మక మానవతావాదం ఆచరణగా ఆర్థిక, సాంస్కృతిక జాతీయవాదమే సిద్ధాంతంగా సర్వస్పర్శి - సర్వవ్యాపిగా దేశవ్యాప్తంగా నలుమూలల విస్తరించి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా, దేశహితం కోసం పనిచేస్తున్న పార్టీ బీజేపీ పార్టీ ఒక్కటే అని అన్నారు.పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతియొక్క కార్యకర్తకి, నాయకులకు మరియు మద్దతుదారులకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కట్ల రామచంద్రారెడ్డి, వడ్డేపల్లి నర్సింహారాములు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోవింద క్షేత్రములో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం.







మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 06, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ మండలంలోని ముడుపుగల్ గ్రామంలో గోవింద క్షేత్రము శ్రీవారి దేవస్థానం లో నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం.ఈ కళ్యాణాన్ని యాస వెంకట్రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు విష్ణు స్వామి ఈ కళ్యాణాన్ని నిర్వహించారు.స్వస్తిశ్రీ శ్రీ విశ్వావసు సంఎర చైత్రమాసం ఉత్తరాయణం శుక్లపక్షం ఆరవ తేదీ ఆదివారం ఉదయం 11.52 నిమిషములకు పునర్వాస నక్షత్రయుక్త అభిజిత్ లగ్న పుష్కరాంశ శుభ ముహూర్తమున నిమి వంశోద్భవులు, మిధిలానగరాధిపతి శ్రీశ్రీశ్రీ జనక మహారాజు పుత్రిక అయోనిజ శ్రీ మహాలక్ష్మి స్వరూపిణి అయిన శ్రీ సీతా మహాలక్ష్మి రఘువంశోద్భవులు, అయోధ్య నగరాధిపతి శ్రీశ్రీశ్రీ దశరథ మహారాజు పుత్రుడు సాక్షాత్తు శ్రీమన్నారాయణ స్వరూపుడు శ్రీరామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా ముత్యాల తలంబ్రాలతో సన్నాయి మేళ తాళాలతో అశేష భక్తులు కళ్యాణాన్ని తిలకించారు కళ్యాణ క్రతువు అనంతరం హాజరైన భక్తులందరికీ వేద పండితులచే స్వామివారి ముత్యాల తలంబ్రాలు మరియు అన్నదాన ప్రసాదం వితరణ నిర్వహించినారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రూరల్ సి ఐ సర్వయ్య తన కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు అలాగే చిన్న వెంకటరెడ్డి మద్ది వెంకటరెడ్డి వేముల కృష్ణ జర్రిపోతుల వెంకన్న తండా సందీప్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఔట్సోర్సింగ్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

**ఏజెన్సీ రెన్యువల్ సమయం అయిపోయిందని తొలగించడం అన్యాయం**

**.జిల్లా ఆస్పత్రిలో కొత్తగా మంజూరైన కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పోస్టుల్లో సీనియార్టీ ప్రకారం వీరిని నియమించాలి**

**వైద్య విధాన పరిషత్ లో పనిచేసిన కాంట్రాక్టు ఉద్యోగులను జిల్లా ఆస్పత్రిలో తీసుకోవాలని జీవో 45 (2022) ఉన్న రాజకీయ ఒత్తిడితో పట్టించుకోని అధికారులు**

**కొత్తగా రిక్రూట్ చేసే పోస్టుల్లో అవినీతి లేకుండా పారదర్శకంగా నియమించాలి**

**ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అండగా బి ఆర్ టి యు ఉంటుంది**

**జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు**



నర్సంపేట,ఏప్రిల్ 6, మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గత 20 సంవత్సరాల నుండి విధులు నివర్తిస్తున్న 15 మంది అవుట్సోర్సింగ్ ఉద్యోగులను జిల్లా ఆస్పత్రిలోవ విధులలో తీసుకోవాలని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు డిమాండ్ చేశారు.20 సంవత్సరాల నుండి సి హెచ్ సి ఏరియా ఆసుపత్రిలో వైద్య విధాన పరిషత్ పరిధిలో ఏఎన్ఎం, ఎల్ టి ఎల్ ఈ, డిఆర్ఏ, ఎంఎన్ఓ, జె ఎస్ డబ్ల్యూ, ఎస్ జి, పిసిసి, ఈసీజీ తదితర విభాగాల్లో అమ్మ ఏజెన్సీ క్రింద పనిచేస్తూ విధులు నిర్వహిస్తు వారికి వచ్చే చాలీచాలని జీతాలతో కుటుంబాలను గడుపుతున్నారు. ఇప్పుడు జిల్లా ఆసుపత్రిగా అప్ గ్రేడ్ అయి మెడికల్ కళాశాలగా రూపుదిద్దుకున్న తర్వాత మెడికల్ కళాశాల మరియు జిల్లా ఆస్పత్రిలో పర్మినెంట్ ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు సుమారు 150 కి పైగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పోస్టులు కూడా మంజూరయ్యాయి. అట్టి పోస్టుల్లోకి సీనియారిటీ ప్రకారం వీరిని తీసుకోకుండా మీ ఏజెన్సీ రెన్యువల్ సమయము అయిపోయిందనె నేపంతో మరియు మీ ఏజెన్సీ జిల్లా ఆసుపత్రి పరిధిలోకి రాదని విధులనుండి తొలగించడం అన్యాయమని ఒకవైపు వైద్య విధాన పరిషత్ లో పనిచేసిన కాంట్రాక్టు ఉద్యోగులను అప్ గ్రేడ్ అయినా జిల్లా ఆస్పత్రిలో వీరిని కొనసాగించాలని జీవో 45, 2022 సంవత్సరంలోనే మెడికల్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసిన రాజకీయ ఒత్తిడితో ఆ జీవోను పట్టించుకోవడంలేదని ఫలితంగా ఇప్పుడు కార్మిక కుటుంబాలు రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. కొత్తగా మంజూరైన 150 పోస్టులలో ఏజెన్సీ వారు పారదర్శకంగా నియమాకాలు చేపట్టకుండా తమకు అనుకూలంగా ఉన్నవారిని రాజకీయ ఒత్తిడితో అవినీతికి పాల్పడుతున్న ఆరోపణలు ఉన్నాయి. ఈ 15 మందిని కొనసాగిస్తే వారికి వచ్చే ముడుపులు రావని దురుద్దేశంతో వీరిని తొలగించడం అన్యాయమని అన్నారు. జిల్లా కలెక్టర్ డీఎంఈ గ స్పందించి వారికి న్యాయం జరిగే విధంగా చూడాలని వారికి అండగా బి.ఆర్.టి.యు జిల్లా కమిటీ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు జిల్లా నాయకులు కొల్లూరి లక్ష్మి నారాయణ, రుద్రరాపు పైడయ్య ,వేణు తదితరులు పాల్గొన్నారు.

## సోమయ్య భౌతికాయానికి పూలమాల వేసిన తోటకూరి శ్రీనన్న,



పెద్దవంగర, ఏప్రిల్ 6, (సూర్య న్యూస్)పెద్దవంగర మండల కేంద్రంలోని మనం న్యూస్ రిపోర్టర్ కందుల శ్రీశైలం తండ్రి కందుల సోమయ్య(75) శనివారం అనారోగ్యంతో మృతిచెందగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆదివారం సోమయ్య భౌతికాయానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో బెల్లంకొండ సాగర్, బొమ్మరవెల్లి రవి, సోమాచారి తదితరులు ఉన్నారు.

## పాలకుర్తి పాట్ మీది ఆంజనేయస్వామి దేవస్థానంలో వైభవంగా సీతారాముల కళ్యాణం

### హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





పాలకుర్తి ఏప్రిల్ 06మేజర్ న్యూస్ పాలకుర్తి పాటుమీది శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీరామనవమి పురస్కరించుకొని ఆదివారం ఆలయ కళ్యాణ మండపంలో శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ మహోత్సవానికి విచ్చేసినటువంటి భక్తులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా పాడిపంటలు బాగా పాడింది అందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. ఆలయ అర్చకులు గంగు రఘు శర్మ దయాకర్ రావుకి శేష వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్ఎ.స్ పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, పాలకుర్తి మాజీ జెడ్పిటిసి పూస్కూరి శ్రీనివాసరావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య,పాలకుర్తి పట్టణ పార్టీ అధ్యక్షుడు కడుదుల కర్ణాకర్ రెడ్డి, నాయకులు కమ్మగాని నాగన్న,కటారి పాపారావు, కాటబత్తిని రమేష్,కమ్మగాని మధు, కత్తుల యాకయ్య, బుర్ర కుమార్,దేవసాని కృపాకర్,కమ్మగాని వెంకటేశ్వర్లు,కందుకూరి రాజేంద్ర చారీ, కొల నారాయణ,ఉప్పల సాయి భక్తులు పాల్గొన్నారు.

## కళ్యాణం కమనీయం

### వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం

### శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న కావేరి సీడ్స్ అధినేత



భీమదేవరపల్లి, ఏప్రిల్ 06(మేజర్ న్యూస్ సూర్య):శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని గట్లనర్సింగాపూర్ కోదండ రామాలయంలో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. తొలుత సీతారాములను పల్లకిలో తీసుకువచ్చి, ఆలయం సమీపంలో ఉన్న కళ్యాణ మండపం ప్రత్యేక వేదికపై కొలువు తీర్చారు. ఆలయ అర్చకులు శ్రీ రంగనాథ చార్యులు కళ్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా ప్రారంభించారు. అత్యంత వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ క్రతువును అర్చకులు వైభవంగా నిర్వహించారు. జీలకర్ర బెల్లం ఘట్టం, మంగళసూత్రధారణ, తలంబ్రాలను చల్లుకునే ప్రక్రియలను చూసి భక్తులు పులకించారు. ఈ వేడుకకు కావేరి సీడ్స్ అధినేత వనజ భాస్కర్ రావు దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. భక్తులు వేదిక వద్ద శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఆధ్యాంతం తిలకించారు. కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులకు ఎలాంటి సౌకర్యం కలుగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. త్రాగునీరు, అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# వైభవంగా సీత-రామ కల్యాణ మహోత్సవ వేడుకలు







దంతాలపల్లి,ఏప్రిల్ 6 (సూర్య న్యూస్ ): మండలం కేంద్రంతో పాటు బొడ్లాడ,పెద్దముప్పారం,రామవరం, రేపోని,దాట్ల, బీరిశెట్టిగూడెం గ్రామాల్లో శ్రీరామ నవమిని పురస్కరించుకుని ఆదివారం శ్రీ భక్తాంజనేయ స్వామి,రామాలయం ఆలయాల్లో వేడుకలను వైభవంగా నిర్వహించారు.రాములవారి కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు తరలివచ్చారు.ఆలయ ప్రాంగణాలు రామ నామ స్మరణతో మార్మోగింది. రామవరం గ్రామంలో మార్త శ్రీనివాస్ ,మహేష్, నిమ్మల వెంకన్న, గౌని మధు ఆధ్వర్యంలో రాములోరి కళ్యాణం వైభవంగా జరిపారు. ఇక్కడ ప్రతి సంవత్సరం రాముల వారి కళ్యాణం జరిపి,అన్నదానం చేసి, ఆంజనేయ స్వామి గుడి చుట్టూ బండ్లు తిప్పడం అనవాయితిగా వస్తుంది. సంటి దేవేందర్,ఇండ్ల కృష్ణ, దిడ్డి వెంకన్న, చాపల పట్టాభి,దిండి సందీప్ కోల మహేష్,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు దైద వెంకన్న, పులుగుజ్జ అక్షరాములు, కొమ్మినేని వెంకన్న, దైద పూర్ణ చందర్, పగిడిపల్లి శ్రీను,గ్రామ పెద్దలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఊరూరా సీతారాముల కళ్యాణం.





### భక్తితన్మయత్వంతో కళ్యాణం వీక్షించిన ప్రజలు.

### తళంబ్రాలతో మొక్కులు చెల్లించుకున్న భక్తులు

### ఆలయాల వద్ద మహా అన్నదాన కార్యక్రమాలు.

కొత్త గూడ, ఏప్రిల్ 06 ( మేజర్ న్యూస్ (సూర్య) శ్రీరామ నవమిని పురస్కరించుకొని ఊరూరా శ్రీ సీతారామచంద్రుల,కళ్యాణమహోత్సవం జరిగింది. గ్రామాల్లోని రామాలయాలు, ఆంజనేయస్వామి ఆలయాల్లో వైభవంగాకళ్యాణమహోత్సవాన్నినిర్వహించిభక్తితన్మయత్వంలోమునిగిపోయార ు.కళ్యాణమహోత్సవం అనంతరం ఆలయాలవద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కొత్తగూడ మండలంలోని పోగుల్లపల్లి గ్రామంలోని రామాలయంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.గ్రామస్తులు, దేసు వెంకటేశ్వర్లు - శైలజ, దేసు శ్రీనివాస్- ప్రవళిక స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాల బియ్యం, శంకర భక్తుల పుణ్యమూర్తి - పద్మ దంపతులు పుస్తె మెట్టెలు సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు పొడిశెట్టి భాను ప్రసాద్ శాస్త్రి వేదమంత్రాల నడుమ కళ్యాణతంతును నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు బెల్లం పానకం, ప్రసాదం అందజేశారు. అనంతరం రామాలయం వద్ద భక్తులకు, దేసు వెంకటేశ్వర్లు శైలజ, దేసు శ్రీనివాస్ ప్రవళిక దంపతులు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయం చైర్మన్ రాజబోయిన మల్లయ్య, వైస్ చైర్మన్, కొమ్మనబోయిన మల్లయ్య, కార్యదర్శి దేగల భద్రయ్య, కోశాధికారి పడాల నాగేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు, ఉత్తరయ్య, రాజయ్య, సదయ్య, అశోక్, సమ్మయ్య, వెంకట నారాయణ, గ్రామస్తులు, గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయానికి ఎల్ఈడీ లైట్స్ బహుకరణ

### రాశి సీడ్స్ ఎంప్లాయ్ పవన్ రెడ్డి..

పరకాల రూరల్ ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ సూర్యబీపరకాల మండలం మలకపేట శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయానికి రాశి సీడ్స్ కంపెనీ ఎంప్లాయ్ పవన్ రెడ్డి 25 వేల విలువచేసే ఎల్ఈడి లైట్స్ ఆలయ చైర్మన్ అంభీరు మహేందర్ మరియు ఆలయ ప్రధాన అర్చకులు కాటూరి జగన్నాథచార్యుల కు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ఎల్ఈడి లైట్స్ అందజేసిన పవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు ఆలయ అభివృద్ధికి భక్తులు ఎవరైనా తోడ్పడవచ్చునని స్వామి వారి కృప పొంద గలరని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయాన్ని అందరి అండదండలతో అభివృద్ధి చేసుకుందామని ఆలయ చైర్మన్ మహేందర్ అన్నారు.



# శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళీ నాయక్ దంపతులు





మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 06, మేజర్ న్యూస్(సూర్య):అంగరంగ వైభవంగా సీతారాముల వారి వారి కల్యాణ మహోత్సవం.స్థానిక ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు కంకర అయ్యప్ప రెడ్డి పాల్గొన్నారు..స్థానిక మహబూబాబాద్ సీతారాముల వారి దేవాలయం వద్ద స్థానిక ఎమ్మెల్యే డా.మురళి నాయక్ దంపతులు సీతారాముల వారికి పట్టు వస్త్రాలను ముత్యాల తలంబ్రాలను సమర్పించినారు సీతారాముల వారి కళ్యాణ మహోత్సవానికి మహబూబాబాద్ పట్టణం మరియు గ్రామీణ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అట్టి కల్యాణాన్ని వీక్షించినారు.పుణ్య దంపతులైనటువంటి సీతారాముల వారి యొక్క కళ్యాణాన్ని తమ చేతుల మీదుగా నిర్వహించడం తమకు భగవంతుని ఇచ్చినటువంటి వరంగా స్థానిక ఎమ్మెల్యే దంపతులు ఎంతో పోషించారు. రాములవారి ఉత్సవ కమిటీ నిర్వహించిన ఈ సీతారాముల కళ్యాణ మహోత్సవం మరియు ఊరేగింపుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రాములవారిని దర్శించుకోవడం జరిగింది. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రెండింతలు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తి పర్వాశాలకు లోను కావడం జరిగింది. కష్టసుఖాలను సమదృష్టితో చూడగలిగే స్థిత ప్రజ్ఞత, కర్తవ్య



పాలన, ధర్మనిరతి మూర్తీభవించిన శ్రీరాముని చల్లని దీవెనలు రాష్ట్ర మరియు మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజల మీద ఉండాలని కోరుకుంటూ అందరికీ శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే డా.మురళీ నాయక్.శ్రీరాముల వారి యొక్క గొప్పతనం వారి యొక్క పరిపాలన అందరికీ ఆదర్శనీయమని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు,పోలీస్ సిబ్బంది అందరికీ మరియు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## వేడుకగా సీతారాముల కళ్యాణం





ఇనుగుర్తి, ఏప్రిల్ 06, మేజర్ న్యూస్ (సూర్య): శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని ఇనుగుర్తి, చిన్న ముప్పారం, చిన్ననాగారం, అయ్యగారి పల్లి గ్రామాలలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఇనుగుర్తి మండల కేంద్రంలోని బొడ్రాయి వద్ద జాటోత్ అరుణ హరిచంద్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాముల వారి కళ్యాణాన్ని తిలకించేందుకు గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. బొడ్రాయి ప్రాంగణమంతా రామనామ నామస్మరణతో మార్మోగింది. స్వామివారికి జాటోత్ అరుణ హరిచంద్ దంపతులు వస్త్రాలను సమర్పించి కళ్యాణోత్సవాన్ని తిలకించారు. కళ్యాణ మండపంలో పూజలు ప్రారంభించి వేదమంత్రోచ్ఛారణ మార్మోగుతుండగా అభిజిత్ లగ్నం సమీపించగానే జీలకర్ర బెల్లం మిశ్రమాన్ని సీతారాముల వారి శిరస్సుపై పెట్టారు. తలంబ్రాల వేడుక అనంతరం బ్రహ్మ బంధనం చేసి చతుర్వేదాలతో నూతన దంపతులకు ఆశీర్వచనం పలికారు. అదేవిధంగా చిన్ననాగారంలో సీతారాముల కల్యాణానికి వద్దిరాజు దేవేందర్, నెల్లికుదురు ఎస్ఐ రమేష్ బాబు దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై పూజలు నిర్వహించారు.సీతారాముల కళ్యాణం అనంతరం ఇనుగుర్తిలో కళ్యాణానికి వచ్చిన భక్తులకు జాటోత్ అరుణ హరిచంద్ దంపతులు సుమారు 500 మంది పైగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నడికుడలో వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం..



నడి కూడ ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండల కేంద్రంలోని రామాలయంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరిగింది. తెల్లవారుజామునుండే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వేదమంత్రాలతో కల్యాణ మహోత్సవం ఆలయ పూజారులు గ్రామ పెద్దల సమక్షంలో వైభవంగా నిర్వహించడం జరిగింది. కళ్యాణ మహోత్సవంలో గ్రామ పెద్దలు నారగాని రమేష్ అనిత దంపతులు పాత్రులు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# "శ్రీరాము"లోరి కళ్యాణం కమనీయం-రమణీయం







**-పెద్దవంగర, చిట్యాల, బొమ్మకల్లులో వైభవోపేతంగా సీతారాముల కళ్యాణం,,**

**-వడ్డేకొత్తపల్లిలో ఏకల్ అభియాన్ ఆధ్వర్యంలో సీతారాములకు పట్టు వస్త్రాల సమర్పణ,**

**-భారీగా తరలివచ్చిన శ్రీరామ భక్తులు,**

పెద్దవంగర, ఏప్రిల్ 6,(సూర్య న్యూస్)శ్రీ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కమనీయం, రమణీయం, వైభవోపేతంగా జరిగింది. ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం మండలంలోని పెద్దవంగర, చిట్యాల, బొమ్మకల్లు గ్రామాలలో అంగరంగ వైభవంగా అశేష జనవాహిని మధ్య సీతను వివాహమాడిన శ్రీరాముడు వడ్డేకొత్తపల్లిలో ఏకల్ అభియాన్ వరంగల్ ఆధ్వర్యంలో నగరబోయిన సత్తమ్మ-సాయిలు దంపతులు సీతారాములకు పట్టు వస్త్రాలు నటరాజ్ శర్మ చేతుల మీదుగా సీతారాములకు సమర్పించి పూజ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచడం జరిగింది. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండి ఆర్థిక అభివృద్ధి చెందాలని ప్రతి ఒక్కరు సీతారాములను ఆదర్శంగా తీసుకొని ధర్మం వైపే నడవాలని నటరాజ్ శర్మగారు సూచించారు. ఈ కార్యక్రమంలో రంగు రాము గౌడ్,,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్తినేని రమ శ్రీనివాస్, వెంకటరామయ్య, నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి, మాజీ సర్పంచ్ ముత్తినేని విజయమ్మ, పల్లపు జ్యోతి శ్రీనివాస్, బంద్ సత్యనారాయణ, శిరంశెట్టి వసంత, ముత్తినేని రజిత, లక్ష్మి,బీరన్న సురేష్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం





తరిగొప్పుల మేజర్ న్యూస్ (సూర్య)తరిగొప్పుల మండలంలోని అన్ని గ్రామాలలో శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకుని హనుమాన్ దేవాలయాలలో శ్రీరాముని కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు దానిలో భాగంగా మండల కేంద్రంలోని జగ్గయ్యపేటలో అభయాంజనేయ స్వామి దేవాలయంలో అర్చకులు చెప్పాలా సోమేశ్వర శర్మ ఆధ్వర్యంలో సీతారామ లక్ష్మణ ఆంజనేయ సమేత విగ్రహ మూర్తుతో రాముడిని సీతను వేరువేరు ఇంటిలో నుండి విగ్రహమూర్తులను దేవాలయములకు డప్పు చప్పుళ్ళు మేళ తాళాలతో భజనలు చేస్తూ దేవాలయం తీసుకువచ్చి సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు అనంతరం దేవాలయం కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో ఓదెలు రవి కుమార్ రాజు మొగిలి కొమురయ్య సంపత్ రాజు సంపత్ వేణు గోపాల్ వెంకటేశ్వర్లు చంద్రయ్య కనకయ్య రాజు రవికుమార్ హరీష్ నవీన్ రాజలింగం రమేష్ రాకేష్ అరవింద్ సన్నీ బన్నీ అద్విత్ రోషన్ రామ్ చరణ్ హనుమాన్ దేవాలయ భక్త బృందం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం

## వివిధరంగాల్లోరాణించినగ్రామస్తులను సత్కరించిన

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుయాదవ రెడ్డి



నెల్లికుదురు ఏప్రిల్ 6 మేజర్ న్యూస్(సూర్య) శ్రీ సీతారాముల చరిత్రను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలనిబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్లయాదవ రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని పార్వతమ్మ గూడెం గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలోశ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవంబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవరెడ్డిచేతుల మీదుగా అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కళ్యాణానికి ముఖ్యఅతిథిగా ఎస్సై రమేష్ బాబు దంపతులు హాజరైప్రత్యేక పూజలు నిర్వహించే కల్యాణంలో పాల్గొన్నారు.అనంతరంయాదవ రెడ్డి ఎస్సై రమేష్ బాబుతో కలిసి వివిధ రంగాల్లో రాణించిన గ్రామస్తులుఉపాధ్యాయులుగా ఎన్నికైన మట్ట సురేష్ రెడ్డి,అగ్ని వీర్ జాబుకు ఎన్నికైనజల్లక దేవేందర్,ఆల్ ఇండియా నిట్ లో873 వ ర్యాంకు సాధించినజల్లక రామ్ చరణ్ లనుఅభినందించి సత్కరించారు.రాబోయే రోజుల్లో గ్రామానికిమంచి కీర్తి ప్రతిష్టలను తీసుకురావాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ అధికార ప్రతినిధి మట్ట వెంకట్ రెడ్డి,వీరన్న,తోట యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం మహోత్సవం










ఆత్మకూరు , ఏప్రిల్ 06, మేజర్ న్యూస్ (సూర్య): శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆత్మకూరు మండల కేంద్రంలోని షిరిడి సాయిబాబా ఆలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆద్యాంతం అంగరంగ వైభవంగా కన్నుల పండువ గా నిర్వహించారు. శిరిడి సాయిబాబా ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా కళ్యాణ నిర్వహణ దాతలు వీలా సాగరపు నాగరాజు, గట్టు రఘు, జిన్న భూపాల్ రెడ్డి దంపతులు పూజది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ పూజారి పవన్ కుమార్ శర్మ వేద మంత్రోచ్చారణల మధ్యన సీతారాముల కల్యాణాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించి తరించారు. సీతారాముల కళ్యాణ ఘట్టాన్ని తిలకించిన భక్తజనులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. భక్తులు బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాముల కళ్యాణ తలంబ్రాలను, తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం భక్తులకు మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలను ట్రస్టు నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కోమాండ్ల చంద్రారెడ్డి, ట్రస్ట్ సభ్యులు బూర సతీష్, గట్టు రఘు ,రేవూరి సంజీవరెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాల్లో సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. సాయంత్రం ఆయా గ్రామాల్లో వీధుల్లో సీతారామ కళ్యాణం రథయాత్ర లు సాగింది.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం



## భక్తుల రాకతో కిక్కిరిసిపోయిన మలకపేట శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం..

## కళ్యాణం అనంతరం మహా అన్నదాన కార్యక్రమం..

పరకాల రూరల్ ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ సూర్య: శ్రీ సీత రామచంద్రుల స్వామి కళ్యాణ మహోత్సవం పరకాల మండలం మలక పేట శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ చైర్మన్ అంబీరు మహేందర్ ఆలయ ప్రధాన అర్చకులు కాటూరి జగన్నాథచార్యులు ఆలయ కార్య నిర్వహణ అధికారి వెంకటయ్య ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. సీతారాముల కల్యాణ మహోత్సవానికి ఆలయ చైర్మన్ దంపతులు పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు. కళ్యాణం అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తుల రాకతో ఆలయమంతా కిక్కిరిసిపోయింది. ఆదివారం తెల్లవారుజామునుండే స్వామివారిని దర్శించుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా హనుమాన్ మాల ధర్నా ధరించే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మాలాధారణ ధరించి స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ కమిటీ



ఆధ్వర్యంలో పోలీస్ భారీ బందోబస్తు మధ్యలో కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భక్తులు మాలాధారణ ధరించిన హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### కాకొండలో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం.





నడి కూడ ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ సూర్య నడి కూడ మండలం కౌకొండ గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పేర్వాల రత్నాకర్ రావు, ప్రధాన కార్యదర్శి గురిజాల తిరుపతి ఆధ్వర్యంలో అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ సీతారాముల కళ్యాణం వేదపండితుల సమక్షంలో గ్రామప్రజల సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులంతా భక్తిశ్రద్ధలతో ఆడపడుచులు మంగళ హారతులతో ఆలయానికి చేరుకొని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి, ప్రత్యేక ఆహ్వానితులు స్థానిక ఎస్ఐ కొంక అశోక్, లేదళ్ల రత్నాకర్ రావు ను ఉత్సవ కమిటీ సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ సలహాదారులు, సభ్యులు, గ్రామప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అలాగే మండల కేంద్రంతో పాటు సర్వాపూర్, కంటాత్మకూర్, పలు గ్రామాలలో కలయ కమిటీల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## బీ.టి రణదీవే 35 వ వర్ధంతి వేడుకలు

**సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు శ్రీనివాస్**



తొర్రూరు ఏప్రిల్ 06 మేజర్ న్యూస్ (సూర్య) కార్మికు ఉద్యమ నేత సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బిటి రణదీవే తన జీవితమంతా కార్మికుల హక్కుల కోసమే పోరాడిన మహోన్నత వ్యక్తి అని.. వారి ఆశయ సాధన కోసం కార్మికులంతా సంఘటితంగా ఉద్యమించాలని సిఐటియు తొర్రూరు మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు. ఆదివారం బీటీ రణదీవే 35వ వర్ధంతి సందర్భంగా తొర్రూరు సిఐటియు కార్యాలయంలో మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ బీ.టి రణదీవే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం కార్మికుల హక్కుల కోసం పోరాడిన మహనీయులు చూపిన బాటలో అసంఘటిత కార్మికులంతా ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని... పోరాటాలతోనే తమ హక్కులను సాధించుకోవడం సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, బొమ్మనబోయిన కుమార్, రామకృష్ణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ తోనే దేశం సుభిక్షంగా ఉంటుంది



**- ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**- జెండా ఆవిష్కరించిన మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్**

కమలాపూర్ ఏప్రిల్ 06 మేజర్ న్యూస్ సూర్య :- భారతీయ జనతా పార్టీతోనే దేశం సుభిక్షంగా ఉంటుందని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. 1980 ఏప్రిల్ 6 న అటల్ బిహారీ వాజ్ పేయి,లాల్ కృష్ణ అద్వానీ భారతీయ జనతా పార్టీని ఏర్పాటు చేశారని తెలిపారు. అటల్ బిహారీ వాజ్ పేయి భారతీయ జనతా పార్టీ తొలి అధ్యక్షుడుగా నియమించబడ్డారని అన్నారు. లాల్ కృష్ణ అద్వానీ రథయాత్ర ఫలితంగా 1989 లోక్ సభ ఎన్నికల్లో 88 సీట్లు గెలుచుకుందన్నారు. 1998 లోక్ సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకుని జాతీయ ప్రజాతంత్ర కూటమి నీ ఏర్పాటు చేసుకుని కేంద్రంలో అధికారం చేపట్టిందని ప్రధానిగా అటల్ బిహారీ వాజ్ పేయి బాధ్యతలు చేపట్టారన్నారు. భారతీయ జనతా పార్టీ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని నలబడిందన్నారు. 2014 వరకు పార్లమెంట్ లో బలమైన ప్రతిపక్షం గా ఉన్న భారతీయ జనతా పార్టీ అనూహ్యంగా 2014 సార్వత్రిక ఎన్నికలలో మోడీ హవా తో మునుపెన్నడూ లేనివిధంగా 281 స్థానాలు గెలుచుకుని మిత్ర పక్షాల సహకారంతో కేంద్రం లో ప్రభుత్వాన్ని



ఏర్పాటు చేసుకుందని సంతోషం వ్యక్తం చేశారు. మూడు సార్లు మోడీ ప్రధాని అయి చరిత్ర సృష్టించారని కొనియాడారు. మోడీ ప్రధాని అయ్యాక దేశంలో ఉగ్రవాదం తగ్గిందని,ఎన్నో సమస్యలకు పరిష్కారం దొరికిందన్నారు. ఎన్నో ఏళ్లుగా సుప్రీం కోర్టులో పెండింగ్ లో ఉన్న రామ మందిరాన్ని కొలిక్కి తీసుకువచ్చి నిర్మాణానికి కృషి చేశారని తెలిపారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీయే కూటమితో 19 రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉందన్నారు. 2 పార్లమెంట్ సీట్లతో ప్రస్థానం మొదలుపెట్టి ప్రపంచంలోనే శక్తివంతమైన పార్టీగా భారతీయ జనతా పార్టీ అవతరించిందని, రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వలిగే సాంబారావు పార్టీ సీనియర్ నాయకులు తోట సురేష్, భూపతి ప్రవీణ్, బండి కోటేశ్వర్, ఏలిమి మహాజన్, కనుకుంట్ల అరవింద్, ఇనుగాల రత్నాకర్, భోగి బిక్షపతి, తాడెం రాజేందర్, జెట్టి సారంగపాణి, పాక కుమారస్వామి, బండి సంపత్, తూర్పాటి భాస్కర్, బండి వినయ్ సాగర్, సాంబయ్య, పోలోజు రాజేశం, మౌటం మొగిలి, కొండమీది బిక్షపతి, మార్గం చైతన్య, శనిగరపు సంపత్, రామ్ శెట్టి రాజయ్య, ఒడ్డే వీరన్న, పుల్ల సంజీవ్, వెంగళ సాయి, చెలిమల్ల రంజిత్, అట్ల హరీష్, పుస్కూరి రాంబాబు, బుర్ర కుమారస్వామి, పసునూటి రానా ప్రతాప్, బండి సురేష్, రావుల ఆకాష్, గుర్రం సురేష్, నరిగే ఓదెలు, చందర్ సింగ్, దండ బోయిన శ్రీనివాస్, సముద్రాల మొగిలి, ఎగ్గోజు శ్రీనివాస్, ఆకినపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పసలేని భారత రాజ్యాంగం పరిరక్షణ యాత్ర



**- గ్రామాల్లో ఎవరిని కలిసేది లే**

**- రోడ్ షో లకే పరిమితం**

**- రాజ్యాంగ పరిరక్షణ యాత్రతో అంబేద్కర్ పై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కాంగ్రెస్**

**- స్పష్టంగా కనిపిస్తున్న పార్టీ అధ్యక్షుడు లేని లోటు**

కమలాపూర్ ఏప్రిల్ 06 మేజర్ న్యూస్ సూర్య :- జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో దేశంలో బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగం పట్ల అనుసరిస్తున్న విధానాలను,కుట్రలను ప్రజలకు వివరించాలని నిర్ణయం తీసుకుంది. ఇది దేశ వ్యాప్తంగా భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. కమలాపూర్ మండల కేంద్రంలో ఏప్రిల్ 02 నుండి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ను కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు ప్రారంభించారు. కమలాపూర్ మండలానికి పార్టీ అధ్యక్షుడు లేకపోవడంతో గ్రామాల్లోని కార్యకర్తలను సమిష్టిగా ముందుకు తీసుకెళ్లడం పార్టీకి పెద్ద సవాల్ గా మారింది. కమలాపూర్ మండలంలో నిర్వహిస్తున్న రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర అంత పెద్దగా ప్రజలపై ప్రభావం చూపలేకపోతుంది. యాత్రలో 20 మందికి మించి కాంగ్రెస్ నేతలు కనిపించడం లేదు. ఈ యాత్రను చూసి ప్రజలు అసలు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ లో అధికారంలో ఉందా అంటూ చెవులు కొరుకుంటున్నారు. భారత రాజ్యాంగ పుస్తకం, అంబేద్కర్, గాంధీ చిత్రపటాలతో ప్రతి గడపకు పాదయాత్ర



చేపట్టాలని అధిష్టానం నిర్ణయించింది. కానీ కమలాపూర్ మండలంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ఒక రోడ్ షో లాగా మారింది. గడపగడపకు వెళ్లి బిజెపి అవలంబిస్తున్న విధానాలను,కుట్రలను ప్రజలకు తెలియపరచాలని కాంగ్రెస్ అధిష్టానం ఆదేశిస్తే మండలంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్ షో చేస్తూ అధిష్టానం ఆదేశాలను బేఖరత్ చేస్తున్నారని అదే పార్టీ నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటి వరకు దాదాపు 10 కి పైగా గ్రామాల్లో పాదయాత్ర నిర్వహిస్తే ఒక్కటంటే ఒక్క గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఎత్తుకున్న జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని బలంగా వినిపించలేదు. భారత రాజ్యాంగం పట్ల కాంగ్రెస్ పార్టీ సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని,కాంగ్రెస్ చేస్తున్న రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర లో పసలేదని పలువురు అంబేద్కర్ వాదులు బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల కోసమే ఈ హంగులు ఆర్భాటాలు చేస్తున్నారని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు గ్రామాలలో గడపగడపకు వెళ్లి భారత రాజ్యాంగం పై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై బీజేపీ పార్టీ చేస్తున్న కుట్రలను ప్రజల ముందు ఉంచుతూ ముందుకు వెళ్లాలని, ప్రతి గ్రామంలో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేయాలని పార్టీ అభిమానులు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు కి విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రణవ్ బాబు ఏం చేస్తారో చూడాలి మరి ?

## ఘనంగా బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవం



శాయంపేట, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్ సూర్య : భారతీయ జనతా పార్టీ 45 ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంతోపాటు పెద్దకోటపాక, మైలారం, కొప్పుల, నేరేడుపల్లి, పత్తిపాక, తహరాపూర్, కొత్త గట్టుసింగారం గ్రామాలలో బూత్ అధ్యక్షులు మండల కేంద్రంలో కేంద్రంలో అధ్యక్షులు నరహరి శెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు భారతదేశం యొక్క సంస్కృతి వారసత్వం, భారతీయత, అంత్యోదయ, జాతీయ అభిమానం అనే అంశాలపై ఆవిర్భవించిందని అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించినప్పటి నుండి భారతీయ సంస్కృతిని, సాంప్రదాయాన్ని గౌరవిస్తూ పరిరక్షిస్తూనే దేశభక్తి, భరత జాతిని గౌరవిస్తూ, సామాజిక న్యాయం, భారతీయ ఉత్పత్తులను స్థానిక ఆర్థిక వ్యవస్థకు మద్దతులిస్తూ స్వాతంత్ర్యాన్ని ప్రోత్సహిస్తూనే, దేశంలో అట్టడుగున ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆర్థిక ఫలాలు అందే విధంగా పార్టీ పనిచేస్తుందని తెలిపారు. 1980 ఏప్రిల్ 6న ఆవిర్భావ దినం జరుపుపూటకు నిశ్చయించి నాటి నుండి సిద్ధాంతాలతోనే బిజెపి బిజెపి పార్టీ ముందుకు వెళ్తున్నదని, అదేవిధంగా భారతదేశంలో శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ పని చేస్తుందని, బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి కేంద్రంలో వరుసగా మూడు పర్యాయాలు నరేంద్ర మోడీని ప్రధానమంత్రిని చేసిందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి పార్టీ అధికారంలో ఉండటం దేశానికి గర్వకారణం అని, శుభ పరిణామం అని కొనియాడారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు తీసుకువస్తూ, సంవత్సరాల నుండి దేశాభివృద్ధికి పడుతున్న కొన్ని చట్టాలను తొలగిస్తూ మరి కొన్ని చట్టాలను సవరిస్తూ దేశానికి ఏది మంచో అది చేస్తూ ప్రధాని పని చేస్తున్నారని, రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ దేశాభివృద్ధి కోసం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం కార్యవర్గ సభ్యులు తాటికొండ రవి కిరణ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, యువ మోర్చా జిల్లా కార్యదర్శి లడె శివ,బూత్ అధ్యక్షులు బాసని నాగరాజు, కడారి చంద్రమౌళి, బత్తుల రాజేష్, పైడిమల్ల సుధాకర్, పున్నం సాంబయ్య, కొంగరి సుధాకర్, కోమటి రాజశేఖర్, మేకల సుమన్, ఎర్ర తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



భీమదేవరపల్లి, ఏప్రిల్ 06(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో భారతీయ జనతా పార్టీ 46 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముల్కనూర్ లోని పార్టీ కార్యాలయం ముందు మండల అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జన సంగ్ నుంచి 1980 ఏప్రిల్ 6 న శ్యాంప్రసాద్ ముఖర్జీ, దిందయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్ పాయ్, ఎల్కే అద్వానీ ఆధ్వర్యంలో బిజెపిగా అవతరించిందన్నారు. అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బిజెపి వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం జరిగిందని, ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్, నాయకులు మాచర్ల కుమారస్వామి, ఊసకోయిల కిషన్, కోడేటి బిక్షపతి, గుండెల్లి సదానందం, దొంగల వేణు, అంబిర్ కవిత, బందారి కరుణాకర్, బైరి సదానందం, మాడుగుల అజయ్, సిద్ధమల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో పానకం వడిపప్పు మజ్జిగ పంపిణీ





### వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో పానకం వడిపప్పు మజ్జిగ పంపిణీ

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 07, మేజర్ న్యూస్(సూర్య): శ్రీరామనవమి సందర్భంగా మహబూబాబాద్ లోని శ్రీ రామ మందిరంలో జరిగిన శ్రీ రాముల వారి కళ్యాణం సందర్భంగా మన వాసవి క్లబ్ వి 101 ఏ గవర్నర్ వేమిశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషన్ హోమ్ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో భక్తులకు వడపప్పు పానకం మజ్జిగ 4000 ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ హోమ్ గౌరవ అధ్యక్షులు చిదిరాల ఉమాశంకర్ అధ్యక్షులు కర్లపాటి హరి ప్రసాద్ రావు,ప్రధాన కార్యదర్శి వొల్లాల సాయి కృష్ణ, కోశాధికారి మిత్తింటి ఉపేందర్, మరియు వాసవి క్లబ్ సభ్యులు చిదిరాల రవిశంకర్. కామేష్.



సందీప్, శ్రీనివాస్,యాద సంతోష్,గెల్లి మురళి శ్రీరామ్ చిక్కురమణ,భవిరిశెట్టి రాజేష్ పాల్గొన్నారు

# రాములోరి కళ్యాణం రమణీయం..





### గేల్ చీఫ్ మేనేజర్ గుగులోత్ రాజన్న నాయక్ తారసింగ్ భావి తండాలో అభయాంజనేయ స్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవం

నెల్లికుదురు ఏప్రిల్ 6మేజర్ న్యూస్ (సూర్య)రాములోరి కళ్యాణం అత్యంత రమణీయమని గేల్ చీఫ్ మేనేజర్,తారసింగ్ బావి తండ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త గుగులోత్ రాజన్న నాయక్ అన్నారు. ఆదివారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని తారసింగ్ భావి తండాలో ఆంజనేయ స్వామి ఆలయంలో రాములోరి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.నెల్లికుదురు మండల నలుమూలల నుండి భక్తులే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరై పూజలు గావించారు.ఈ సందర్భంగా రాజన్న నాయక్ ఇరిగేషన్ శంకర్ నాయక్ తో కలిసి మాట్లాడుతూ... గత రెండు దశాబ్దాల కాలంగా ఆంజనేయ ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులకు ఏలాంటి ఇక్కట్లు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

**కళ్యాణం కోసం అమెరికా నుండి...**

శ్రీరామనవమి శ్రీరాముని కళ్యాణం నిర్వహించేందుకు అమెరిక నుండి నేరుగా అర్చకులు పవన్ కుమార్ ఆచార్యులు ఆలయానికి చేరుకొని వారి చేతుల మీదుగా పూజలు చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షామీర్ పేట ఎంపీడీవో మమత భాయ్, ఆలయ ప్రధాన అర్చకులు యోగేంద్ర చార్యులు,నల్సార్ యూనివర్సిటీ న్యాయ విద్యార్థి రోషన్ రాజు, స్థానిక గిరిజన నాయకులు బాలాజీ నాయక్,అశోక్ నాయక్,లింగ్యా నాయక్, వెంకన్న నాయక్ తో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన కోదండ రాముని కళ్యాణం కమనీయం



### అంబరాన్నంటిన శ్రీరామనవమి వేడుకలు



నెల్లికుదురు ఏప్రిల్ 6 మేజర్ న్యూస్(సూర్య) శ్రీ సీతారాముల కళ్యాణా మహోత్సవవేడుకలు అంబరాన్నంటాయనిఎస్సై రమేష్ బాబు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో వేద పండితులు వెలకూచివెంకన్న,చంద్ర ప్రకాష్ ల మంత్రోచ్చారణల నడుమ ఎస్సై రమేష్ బాబు దంపతులుఅత్యంత వైభవోపేతంగా కన్నుల పండుగగా కళ్యాణాన్ని నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలుమదనతుర్తి గ్రామంలోకేశవరాజుఆనందరావు శ్రీదేవిదంపతులు,కొమ్ము అనిల్,వలబోజు వెంకటేశ్వర్లు,మందఅశోక్, కోప్పుశ్రీను,మంగిమల్లయ్యదంపతులు, మునిగల వీడులో నల్లాని పాపారావు, నవీన్ రావ్,ప్రవీణ్ రావు,తుప్పతూరి రాజుయాదవ్ దంపతులు, శ్రీరామగిరిలో జంపాల రాములు,కళాధర్ రాజు దంపతులు,స్వామివారి కల్యాణాన్ని అర్చకులతో కలిసి ఘనంగా నిర్వహించారు.స్వామి వారి కళ్యాణంఎంతో కన్నుల పండుగగాజరిగిందని, సీతారాముల జంటను ఆదర్శంగా తీసుకొని సమాజంలోని ప్రతి ఆలుమగలు జీవితాన్ని ఆదర్శప్రాయంగా జీవించాలనిఅర్చకులు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం సీతారాముల కల్యాణ్యం

**- అంగరంగ వైభవముగా స్వామి కల్యాణ క్రతువు**

**- గుండెపుడిలో పాంచాహ్నిక బ్రహ్మోత్సవాలు**

**- తెలుగురాష్ట్రాల నుంచి భక్తుల రాక**

**- నేడు పొన్నసేవ కార్యక్రమం**





మరిపెడ,ఏప్రిల్ 06,మేజర్ న్యూస్(సూర్య):అశేష భక్తజన సందోహం సాక్షిగా ఇక్ష్వాకు వంశోద్భవుడికి శ్రీ మిథిలా చంద్రవంశ ప్రదీపిక సీతాదేవిల కల్యాణ క్రతువు రామాలయాల్లో కమనీయంగా కొనసాగింది.శ్రీ రామ నవమిని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామంలో సీతారాముల కల్యాణ క్రతువు ఆలయ ప్రధాన అర్చకులు వెంకట లక్ష్మీనర్సింహాచార్యుల ఆధ్వర్యంలో ఆదివారం కన్నుల పండువగా జరిగింది. 180ఏళ్ల మహిమాన్విత చరిత్ర కలిగిన గుండెపుడి సీతారామచంద్ర ఆలయంలో ప్రతి ఏటా శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు.అందులో భాగంగానే ఈ ఏడాది కుడా నవమిని పురస్కరించుకుని పాంచాహ్నిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి.ఈ నెల 4వ తేదీన ప్రారంభమైన బ్రహ్మోత్సవాల్లో తొలిరోజు అంకురార్పన, విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం,రెండో రోజు అష్టధిక్వాలకబలి,అగ్ని ప్రతిష్ట, మూలమంత్రహవనం, ద్వజారోహణం,గరుడ ముద్ద కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం మూడో రోజు సీతారాముల కల్యాణ్యం, సాయంత్రం ఎదుర్కొల్ల సేవ(అలక) శాస్త్రోక్తంగా నిర్వహించారు.కల్యాణానికి బురహాన్‌పురం నల్లబోలు వంశస్తులు పట్టువస్త్రాలు తీసుకుని రాగ ఆలయ ధర్మకర్తల ఆధ్వర్యంలో కన్నుల పండువగా క్రతువు నిర్వహించారు.ఈ క్రతువును తిలకించేందుకు రెండు రాష్ట్రాల భక్తుల హాజరైయ్యారు

## శ్రీరాముడి భక్తులకు మజ్జిగ పంపిణీ చేసిన పీస్ కమిటీ ముస్లిం సోదరులు



కాజీపేట ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట లోని జూబ్లీ మార్కెట్ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహొత్సవానికి వచ్చిన భక్తులకు పీస్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ సర్వర్ వారి మిత్ర బృందంతో కలిసి చల్లటి మజ్జిగ ను అందించారు. ఈ కార్యక్రమంలో పాష, షేక్ గులాం, రసూల్, సోమన్న, బాబు జానీ, పల్లగాని మురళినాథ్, శాంతి మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పేదల ఆకలిని పట్టించుకోని గత బీఆర్ఎస్ పాలకులు





**- నాడు నేడు ఎన్నడూ 'హస్తం'తోనే మేలు**

**- కాంగ్రెస్ వచ్చాకే అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత**

**- కాంగ్రెస్ పేదల పక్షపాతి**

**- నాయకులకు సేవ చేసే గుణం కలిగి ఉండాలి**

**- ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్**

మరిపెడ,ఏప్రిల్ 06,మేజర్ న్యూస్(సూర్య):నాడు నేడు ఎన్నడూ కాంగ్రెస్ పేదల పక్షపాతిగానే ఉందని,నాడు ఇందిరమ్మ హయాంలో భూములు, ఇండ్లు ఇచ్చి పేదలకు ఆపన్న హస్తం అందించి కాంగ్రెస్ పార్టీయే అని,మళ్లీ నేడు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలోని 90లక్షల రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. ఆదివారం ఆయన మరిపెడ మండలంలోని ఆనెపురం గ్రామంలో లబ్దిదారుడికి ప్రభుత్వం నుంచి మంజూరైన పశువుల షెడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి హాజరై పూజ చేశారు. అనంతరం ఏఐసీసీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో పేదలను ఎన్నడూ పట్టించుకోలేదని, వెనుకబడిన వారిని మరింత అణచివేశారన్నారు.స్వార్థ పూరిత పాలన కొనసాగించి వారి అనుయాయులకే సంక్షేమాలను అందించి ప్రజలను మోసగించారని ఆరోపించారు.కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని 3కోట్ల మంది ప్రజలకు సన్నబియ్యం అందిస్తూ వారి అభ్యున్నతికి తొడ్పడుతోందన్నారు.నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రేషన్ షాపుల్లో తక్కువ ధరలకు 9రకాల వస్తువులు అందించారని,మళ్లీ నేడు రేషన్ షాపుల్లో సన్నబియ్యం అందించటంతో పేదలకు ఆర్థిక భారం తగ్గిందన్నారు. బీజేపీ,బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలను ఆర్థిక సుడిగుండంలోకి నెడితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా ప్రజలకు అవసరమైయ్యే పథకాలు అమలు చేస్తూ వారికి చేదోడు వాదోడుగా నిలుస్తోందన్నారు.గ్రామ రైతులకు సాగునీరు అందించేందుకు ఎస్సారెస్పీ జలాలను చెరువులోకి మళ్లించేందుకు రూ.20వేలతో తాత్కాలిక ఏర్పాటు చేసిన గ్రామ పార్టీ అధ్యక్షుడు యాకన్న ను ఎమ్మెల్యే అభినందించారు.అంతే కాకుండా పాఠశాల బాగు కోసం యాకన్న రూ.60వేలు వెచ్చించటంపై హర్షం వ్యక్తం చేశారు.ప్రతి గ్రామంలో నాయకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ప్రజలకు అవసరమయ్యే పనులు చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు పారదర్శకతతో సంక్షేమాలు అందిస్తుందన్నారు. అనంతరం నీలికుర్తి గ్రామంలో జైబాపు,జైభీం,జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి,మూడు మండలాల ఇంచార్జి కాలం రవీందర్ రెడ్డి,మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్, నాయకులు మల్లికంటి రాజు, నియోజకవర్గ జనరల్ సెక్రటరీ నరేష్,మాజీ సర్పంచ్ వీరన్న, మైనార్టీ నాయకులు మక్బుల్,నాలుగు గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు జాటోతు భావ్ సింగ్, గుగులోతు రాంలాల్,బానోత్ వీరన్న,బానోతు భద్రు, విజయ్,గౌతమ్,నవీన్, శ్రీశైలం,రంజు,రవి,వెంకన్న, మల్లికంటి యాకన్న, గుగులోతు స్వరూప,ఏపీఎం భీమ్లా నాయక్,కార్యదర్శి రామోజీ,తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా రాములోరి కళ్యాణం





**సీతారాముల కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీ ఎమ్మెల్యే చల్లా దంపతులు**

శాయంపేట, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయం తో పాటు శ్రీ భక్త మార్కండేయ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో, ప్రగతి సింగారంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణాన్ని అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు, మార్త రాజ్ కుమార్ లు అంగరంగ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి సింగారం గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి జ్యోతి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. మండల కేంద్రంలోని మత్స్యగిరి స్వామి లో జరిగిన సీతారామచంద్ర స్వామి కళ్యాణానికి ఆలయ చైర్మన్ బిక్షపతి స్వామివార్లకు మంగళసూత్రాలను, తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సమర్పించారు. శ్రీ శివ మార్కండేయ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ మహొత్సవంలో పి ఎస్ ఎస్ చైర్మన్ కుసుమ శరత్ దంపతులు స్వామివార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ మహొత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ సీతారామచంద్రస్వామి దీవెనలు ప్రజలందరి మీద ఉండాలని, సుఖ సంతోషాలతో ప్రజల జీవనం కొనసాగాలని ఈ సందర్భంగా వేడుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో ప్రొఫెసర్ చిలకమూరి సంజీవ సీతారాముల కళ్యాణం గురించి వ్యాఖ్యానం చేశారు. అనంతరం శ్రీ మచ్చ గిరి స్వామి దేవాలయంలో అడ్వకేట్ లెక్కల జలంధర్ రెడ్డి దంపతులు, శ్రీ మార్కండేయ స్వామి దేవాలయంలో కుసుమ శరత్ దంపతులు, ప్రగతి సింగారంలో రఘుపతి రెడ్డి దంపతులు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ప్రగతి సింగారంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రారంభించారు. ఈ కళ్యాణ మహొత్సవంలో ఏఎంసీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, చిందం రవి, బాసని మార్కండేయ, నరహరిశెట్టి రామకృష్ణ, వనం దేవరాజు, కడారి చంద్రమౌళి, ఉప్పు రాజు, బత్తుల రాజేష్, వినుకొండ శంకరాచారి, బాసని నవీన్, దైనంపల్లి సుమన్, సామల నాగరాజు, సాదు నాగరాజు, బాసని అఖిల్, శివాజీ, తిరుపతి, వికాస్, సందీప్, సురేష్, నిరంజన్, రాజేష్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెంచికలపేటలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

### జెండా ఆవిష్కరణతో ప్రారంభమైన కార్యక్రమం, అధిక సంఖ్యలో ప్రజల హాజరు



ఆత్మకూరు , ఏప్రిల్ 06, మేజర్ న్యూస్ ( సూర్య):ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నూతనంగా నిర్మించిన బీజేపీ జెండా గద్దె వద్ద భూత్ అధ్యక్షులు అల్లి మహేందర్ అధ్యక్షతన, బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పుగల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పగడాల కాళీ ప్రసాద్ రావు జెండా ఎగరవేసి కార్యకర్తలకు, నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బీజేపీ యొక్క ప్రధాన లక్ష్యం %-% చిట్టచివరి పేదల సంక్షేమమే అని, అంత్యోదయ విధానంలో ఏకాత్మక మానవతావాదాన్ని ఆచరిస్తూ, ఆర్థిక, సాంస్కృతిక జాతీయవాదాన్ని తన సిద్ధాంతంగా తీసుకుని దేశాన్ని నలుమూలలా వికసించే దిశగా పార్టీ కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆత్మకూరు మండలంలోని కటక్షపూర్, గూడేప్పడు, కొత్తగట్టు, చౌల్లపల్లి, పెద్దాపురం, అక్కంపేట, నాగయ్యపల్లి,గ్రామాలలో కూడా జెండా ఆవిష్కరణలు నిర్వహించి, పార్టీ ఆవిర్భావ వేడుకలను జరిపారు.కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పుగల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేను, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి, ఆర్టీఐ కన్వీనర్ శ్రావణ్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు బలవంతుల రాజు, ఇర్సట్ల సదానందం, కార్యదర్శులు రవ్వ శివప్రసాద్, పూజారి రవి, మాజీ ఎంపీటీసీ బయ్యా రమ రాజు, మానగాని శంకర్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి సాయి కృష్ణ, బూత్ అధ్యక్షులు సర్దార్, వాకిడి రాజు, బూర దశరథం, యాద కుమార్, వేముల సురేష్, పెండ్లి సుమన్, యాదగిరి, కందగట్ల రమేష్, బోల్లికొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.మండలంలోని వివిధ గ్రామాల కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం ఈ కార్యక్రమానికి విశేష ఆకర్షణగా నిలిచింది. పార్టీ శ్రేణులు దేశాభివృద్ధికి తమ పూర్తి సహకారంతో పని చేయాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు.

## సాయిబాబా దేవాలయంలో రాములోరి కళ్యాణ వేడుకలు



నయీంనగర్,ఏప్రిల్ 6 , మేజర్ న్యూస్ (సూర్య) : శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని సాయిబాబా మందిరంలో సీతా రామచంద్రుల కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఆదివారం హనుమకొండలోని శ్రీ షిరిడీ సాయిబాబా మందిర ప్రాంగణంలోని సాయి ప్రసాద నిలయంలో మందిర చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్ శర్మ ఆధ్వర్యంలో రాముల వారి కల్యాణ వేడుకలు నిర్వహించారు.పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తుల సమక్షంలో రాకం సదానందం, వేయిగండ్ల రమేష్, పాములపర్తి మధుర కిషోర్ దంపతులతో పూజా కార్యక్రమాలు ప్రారంభించిన మందిర పురోహితులు మణి శర్మ, కిషోర్ శర్మ, చందు శర్మల వేద మంత్రోచ్ఛారణలతో రాములోరి కల్యాణ క్రతువును శాస్త్రోకంగా నిర్వహించారు. ఈ సందర్బంగా భక్తులకు తీర్థ ప్రసాదలతో పాటు కల్యాణ తలంబ్రాలు అందించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసారు. కార్యక్రమంలో పూస సురేష్ కుమార్,నిమ్మల శ్రీనివాస్,డాక్టర్ ఏవి రమణయ్య,సాయి,రాజు,అల్లంకి విజయ్ కుమార్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గోవింద క్షేత్రము లో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం.







మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 06, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ మండలంలోని ముడుపుగల్ గ్రామంలో గోవింద క్షేత్రము శ్రీవారి దేవస్థానం లో నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం.ఈ కళ్యాణాన్ని యాస వెంకట్రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు విష్ణు స్వామి ఈ కళ్యాణాన్ని నిర్వహించారు.స్వస్తిశ్రీ శ్రీ విశ్వావసు సంఎర చైత్రమాసం ఉత్తరాయణం శుక్లపక్షం ఆరవ తేదీ ఆదివారం ఉదయం 11.52 నిమిషములకు పునర్వాస నక్షత్రయుక్త అభిజిత్ లగ్న పుష్కరాంశ శుభ ముహూర్తమున నిమి వంశోద్భవులు, మిథిలానగరాధిపతి శ్రీశ్రీశ్రీ జనక మహారాజు పుత్రిక అయోనిజ శ్రీ మహాలక్ష్మి స్వరూపిణి అయిన శ్రీ సీతా మహాలక్ష్మి రఘువంశోద్భవులు, అయోధ్య నగరాధిపతి శ్రీశ్రీశ్రీ దశరథ మహారాజు పుత్రుడు సాక్షాత్తు శ్రీమన్నారాయణ స్వరూపుడు శ్రీరామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా ముత్యాల తలంబ్రాలతో సన్నాయి మేళ తాళాలతో అశేష భక్తులు కళ్యాణాన్ని తిలకించారు కళ్యాణ క్రతువు అనంతరం హాజరైన భక్తులందరికీ వేద పండితులచే స్వామివారి ముత్యాల తలంబ్రాలు మరియు అన్నదాన ప్రసాదం వితరణ నిర్వహించినారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రూరల్ సి ఐ సర్వయ్య తన కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు అలాగే చిన్న వెంకటరెడ్డి మద్ది వెంకటరెడ్డి వేముల కృష్ణ జర్రిపోతుల వెంకన్న తండా సందీప్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

## రాములోరి కల్యాణాన్ని వీక్షించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్06,మేజర్ న్యూస్(సూర్య):శ్రీరామ నవమి పండుగ సందర్భంగా జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ స్టేషన్ ఘనపూర్ మండలంలోని తాటికొండ గ్రామంలో అలాగే చిల్పూర్ మండలం నష్కల్ గ్రామంలోని శ్రీసీతారామ రామచంద్ర స్వామి ఆలయాల్లో ఆదివారం నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకలలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సంధర్బంగా పండితుల వేద మంత్రోచ్చరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించిన సీతారాముల కల్యాణ వేడుకను ఎమ్మెల్యే తిలకించారు. అనంతరం సీతా సమేతుడైన శ్రీ రామచంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. సీతారాముల కళ్యాణాన్ని వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. తాటికొండ గ్రామంలోని శ్రీసీతా రామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవాన్ని వీక్షించి సాయంత్రం జరిగిన ఊరేగింపు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చల్లా ఉమాదేవి,మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుదీర్ రెడ్డి పాల్గొని సీతారామచంద్రస్వామి వారి దేవస్థాన చైర్మన్ పండుగ బద్రి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడమ కట్టమల్లు, నూతనంగా ఎన్నికయిన పద్మశాలి సంఘం అధ్యక్షుడు వైట్ల బిక్షపతి,శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అర్చకులు జీడికంటి వరుణాచార్యులను సన్మానం చేయడం జరిగింది.ఈకార్యక్రమాలలో వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు,తాటికొండ గుడి కమిటీ ఛైర్మెన్ పండుగ బద్రి,రాపోలు మధుసూదన్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ మారపాక వసంత్,ఐలోని సుధాకర్,సానాది రాజు,చాడ రాజకుమార్, నష్కల్ కమిటి ఛైర్మెన్ కోరుకొప్పుల హరికిషన్ గౌడ్,మాజీ సర్పంచ్ కర్నెకంటి స్వప్న వెంకటేష్,మాజీ ఎంపీటీసీ పాశం శిరీష సురేష్,మోడెం భిక్షపతి,డాక్టర్ కూరపాటి సాంబయ్య,చిర్ర శంకర్,రంగు సురేష్,ఆరూరి స్వామి తాటికొండ ఆలయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం





స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్06,మేజర్ న్యూస్ (సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని శ్రీ తిరుమల నాథ దేవాలయంలోధర్మకర్త కలోకోట రంగాచారి,అర్చకులు రామానుజా చారి,విగ్రహదాత సరాబు ఆంజనేయులు అరుణ దంపతుల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ సీతారముల క్షల్యాణం వైభవంగానిర్వహించారు.అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటి బాద్యులు నీల గట్టయ్య,కుంభ నరేందర్, యాద శ్రీనివాస్ జయశ్రీ ,గౌరిశెట్టి శ్రీనివాస్ లత, కొత్తపల్లి వెంకటేశ్వర్లు విజయలక్ష్మి, మహంకాళి విజయ్ చంద్రకళ ,బెలిదే వెంకన్న కావ్య, కొండూరు జగదీశ్ కవిత, జిల్లారాములు వనజ, గోలి శ్రీనివాస్ పద్మ, గన్ను నర్సింహులు కళావతి, పోకల రవి మంజుల, గన్ను రమేష్ జయలలిత,రామకృష్ణరావువిజయలక్ష్మి దంపతులు భక్తులు పాల్గొన్నారు.అదేవిధంగా చిల్పూర్మండల కేంద్రంలోని గుట్టపై గల శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు ఆధ్వర్యంలో రాములోరి కల్యాణం కన్నుల పండువలాగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారు శ్రీరామచంద్రస్వామి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ ఉత్సవంలో ఛైర్మెన్ సీతారామ చంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాలనుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.హైదరాబాద్ కు చెందినదాతలుపూతకనూరి సతీష్ కుమార్ పుష్పలత దంపతులు స్వామి వారికి రామావతార ఆభరణాలు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు గణగోని రమేశ్ , తాళ్ళపల్లి బిక్షపతి,వేముల వెంకటేశ్వర్లు, గోలీ రాజశేఖర్,కె. రాజయ్య,భూక్యా శ్రీను,ఎ. అశోక్ , కార్యనిర్వాహణాధికారి బి.లక్ష్మీ ప్రసన్న జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్ ,అర్చకులు బి.రవీందర్ శర్మ , సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రమణీయం కమనీయం శ్రీ సీతారాముల కళ్యాణం





గూడూరు ఏప్రిల్ 6 మేజర్ న్యూస్( సూర్య): మండలంలోని గాజులగట్టు గ్రామం పాటిమీదిగూడెం లో సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపించారు గఈ కళ్యాణ మహోత్సవం ఓ రైతు సనుప వీరయ్య వెంకటమ్మ దంపతులుబిపాటిమిదిగూడెం లో ఏర్పరుచుకున్న ఆలయం లో తమ చేతులు మీదుగా కళ్యాణం జరిపించారు. భక్తులు మహిళలు చిన్నారులు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని కనులారా తిలకించారు..ఆలయ ప్రాంగణంలో జైశ్రీరామ్ జై హనుమాన్ భక్తి సంకీర్తనలతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కోలాటలతో మహిళల చిన్నారుల యువతి యువకులు డాన్స్ లు వేస్తూ కన్నుల విందుగా సీతారాముల కళ్యాణం గ్రామస్తులు జరిపించారు భక్తులు శివశక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కార్పొరేటర్ విజయశ్రీ భర్త సయ్యద్ రజాలిని పరామర్శించిన ఎమ్మెల్యే నాయిని



కాజీపేట ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ (సూర్య) గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ భర్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ రజాలి ఇటీవల వేరికోసిల్ కు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ ఇటీవలే శాస్త్ర చికిత్స చేసుకొని ఇంటికి వచ్చిన సయ్యద్ రజాలి ని వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రమా రవీందర్ యాదవ్ దంపతులు, జిల్లా అధికార ప్రతినిధి మహమ్మద్ అంకుష్, నాయకులు ఓజ్జా కరుణాకర్, రామకృష్ణ, 47వ డివిజన్ అధ్యక్షులు షేక్ అజ్గర్, బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మా రెడ్డి, పల్లె రాహుల్ రెడ్డి, బబ్లు, విజయ్ దామినిక్ తదితరులు పాల్గొన్నారు.